# ప్రజాజ్యోతి

నల్లగొండ-సూర్యాపేట
యాదాద్రి భువనగిరి

శుక్రవారం | 19 | జులై | 2024 పేజీలు: 12


## రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

కోదాడ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి.
సూర్యాపేట జిల్లాలో 56217 కుటుంబాలకు రూ.282.98 కోట్ల రుణమాఫీ.
సమస్యల పరిష్కారానికి కలెక్టరేట్ లో హెల్ప్ డెస్క్ జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.




11

## ఆగస్టు చివరినాటికి రూ.2 లక్షల లోపు

# రుణాలు మాఫీ

రెండు లక్షల రూపాయల లోపు రుణమాఫీ దేశంలోనే ఎక్కడ పని విని ఎరగని రీతిలో నిర్వహించిన కార్యక్రమం

ఒకేసారి సుమారు 32,000 కోట్ల రూపాయల 2 లక్షల లోపు రుణాలను మాఫీ చేసి మా ప్రభుత్వం చరిత్ర సృష్టించింది

రైతులు అప్పులపాలు కావద్దన్నదే రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశం

పేదవాడికి, ఆపదలో ఉన్నవాడికి, ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటా

రుణమాఫీ లో భాగంగా నల్గొండ జిల్లాకు గురువారమే 481 కోట్ల రూపాయలు రాష్ట్రంలోనే అత్యధికంగా వచ్చాయి

రాబోయే కాలంలో మరిన్ని ఎక్కువ నిధులు తీసుకువచ్చి జిల్లా ప్రజలకు అండగా ఉంటా

జిల్లాలో 60 కోట్ల రూపాయలతో పాఠశాలల్లో గదుల నిర్మాణం, మౌలిక వసతులు కల్పిస్తున్నాం

### రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



నల్లగొండ జులై 18(ప్రజాజ్యోతి): ప్రతి నిధి : ఒకేసారి 31 వేల కోట్ల రూపాయలు రెండు లక్షల లోపు రైతు రుణమాఫీ చేసి చరిత్ర సృష్టించిన రాష్ట్రం దేశంలో ఏదీ లేద ని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల రూపాయల లోపు బ్యాంకు రుణాలు ఉన్న రైతుల రుణాలను మాఫీ చేస్తూ ఉత్తర్వులు జారీచేసిన నేపథ్యంలో మొదటి విడత లక్ష రూపాయల లోపు రుణాల నిధుల విడుదల సందర్భంగా గురువారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని రైతు వేదికలో నిధుల ..మిగతా 2లో



## అన్నదాతల ఆనందం

### అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

### నేరుగా రైతుల రుణ ఖాతాల్లో డబ్బు జమ

### ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి

హాలియా,జులై18(ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకొని రైతులకు రుణ విముక్తి కల్పించి అన్నదాతల్లో ఆనందాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నింపిందని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రూ.లక్ష లోపు రుణాలను మాఫీ చేసే కార్యక్రమంలో భాగంగా గురువారం సీఎం రేవంత్ రెడ్డి రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు.ప్రభుత్వం చేసిన రుణమాఫీలో భాగంగా నాగార్జునసాగర్ ..మిగతా 2లో

## ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఆధ్వర్యంలో అంబరాన్నింటిన 'రుణమాఫీ' సంబరాలు

### భారీగా తరలివచ్చిన అన్నదాతలు...రాహుల్, రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

మిర్యాలగూడ, జులై 18,( ప్రజా జ్యోతి ): కాంగ్రెస్ అంటేనే రైతు ప్రభుత్వం అంటూ ఇచ్చిన మాటకు కట్టుబడి.... ఏకకాలంలో రుణమాఫీ ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయానికి అన్నదాతల నుండి పెద్ద ఎత్తున హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో గురువారం భారీ ఎత్తున తరలివచ్చిన రైతులు అంబరాన్ని అంటేలా సంబరాలు చేసుకున్నారు. నియోజకవర్గంలోని పలు గ్రామాల నుండి పెద్ద ఎత్తున ట్రాక్టర్లలో చేరుకున్న రైతులతో కలిసి ఎమ్మెల్యే బిఎల్ఆర్ హనుమాన్ పేట ఫ్లైఓవర్ నుండి రైతు వేదిక వరకు ర్యాలీ నిర్వహించారు.పంచే కట్టి, తలపాగా చుట్టి రైతు వేషధారణలో స్వయంగా ట్రాక్టర్ నడుపుతూ రైతుల్లో ఉత్సాహం ఉరకలెత్తించారు. అనంతరం రైతు వేదికలో నిర్వహించిన రైతునేస్తం సమావేశంలో అధికారులు, రైతులు, కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. అనంతరం ..మిగతా 2లో





# అనదాతల ఆనందం

**మొదటి పేజీ తరువాయి...**

నియోజకవర్గంలో మొదటి దఫా 17176 మంది రైతులకు గాను రూ.93 కోట్ల రూపాయలను మాఫీ చేసిందని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యత ఇస్తూనే అభివృద్ధిని సమాంతరంగా చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు.ఆరు గ్యారెంటీల అమల్లో భాగంగా మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించిందని ఇట్టి పథకం ద్వారా ఇప్పటివరకు 63 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణాన్ని సద్వినియోగం చేసుకున్నారని ఇందుకు గాను ప్రభుత్వం ఆర్టీసీకి రూ.2143 చెల్లించిందని వివరించారు. దీంతోపాటు గృహలక్ష్మి పథకంలో లబ్ధిదారులకు రూ.640 కోట రూపాయలు మహాలక్ష్మి పథకం లో ఇప్పటికీ రూ.168 కోట్ల రూపాయలను చెల్లించిందని తెలిపారు.అనంతరం రైతువేదిక అవరణలో మొక్కలు నాటారు. అంతకుముందు రైతులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హాలియా ప్రధాన కూడలిలో రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో ఏ డి ఏ శాంతి నిర్మల,ఎంపీడీవో విజయలక్ష్మి, వ్యవసాయ అధికారి సరిత, మున్సిపల్ చైర్ పర్సన్ యడవల్లి అనుపమ నరేందర్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి కాకునూరి నారాయణ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి,అబ్బిడి కృష్ణారెడ్డి,రిక్కల మధుసూదన్ రెడ్డి,మైనార్టీ సెల్ అధ్యక్షుడు మజహార్ మోహిరుద్దీన్,ఎస్ టి సెల్ అధ్యక్షుడు పాండు నాయక్, రైతులు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా రైతు ఋణ మాఫీ ప్రక్రియ పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.



సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూలై 18(ప్రజాజ్యోతి):రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా ఋణ మాఫీ ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తెజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.గురువారం కలెక్టర్ కార్యాలయం కలెక్టర్ సమావేశ మందిరంలో రైతు రుణమాఫీ ప్రక్రియపై అవగాహన,తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వ్యవసాయ శాఖ అధికారులు,బ్యాంకర్లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 56,217 మంది రైతులకు 282,98 కోట్ల రూ రైతు రుణమాఫీ జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హత కలిగిన ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల రూపాయల రుణమాఫీ జరుగుతుందని ఆయన తెలిపారు.మొదటి విడత రుణమాఫీలో భాగంగా ఒక లక్ష రూపాయలు లోపు బకాయిలు ఉన్న రైతుల ఖాతాలలో డబ్బు జమ అవుతుందని తెలిపారు.బ్యాంకర్లు రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా రుణమాఫీ ప్రక్రియ కొనసాగించాలని అన్నారు.రైతు ముఖంలో సంతోషం కనిపించేలా బ్యాంకు మేనేజర్లు సెవలందించాలి.రైతులకు రుణమాఫీ ఏ ఖాతాలో జమ చేసామే బ్యాంకర్లు రైతులకు తెలపాన్నారు.రైతు పట్టాదారు పాసుపుస్తకాలు,ఆధార్ నంబర్,బ్యాంక్ వివరాలు తెలుసుకోవాలని పేర్కొన్నారు.రైతులకు ఇచ్చిన రుణ వివరాలు,రుణమాఫీ జరిగిన తరవాత మిగిలిన రైతుల వివరాలు కూడా సేకరించాలని,ఋణ మాఫీ వచ్చిన వారి వివరాలు పక్కగా ఉండాలన్నారు.భ్యాంకులలో ప్రత్యేక సమయం,ప్రత్యేక కౌంటర్ లను ఏర్పాటు చేసి రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు.రైతు ఋణ మాఫీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, బ్యాంకర్లు పాల్గొనాలని సూచించారు. బకాయిలు ఉన్న ప్రతి రైతు కుటుంబానికి రెండులక్షల రూపాయల రుణమాఫీ జరుగుతుందని,రైతులు రుణమాఫీకి దరఖాస్తు చేసేప్పుడు తప్పకుండా పట్టాదారు పాసుపుస్తకాలు,బ్యాంక్ పాసు పుస్తకాల జిరాక్స్ కాపీలను జతపరచాలని ఆయన పేర్కొన్నారు.2023 డిసెంబర్ 09 వ తేది వరకు బ్యాంకుల్లో పంట ఋణాలు తీసుకుని ఇప్పటి వరకు తిరిగి చెల్లించని రైతులకు ఋణ మాఫీ ఉంటుందని తెలిపారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిలో ఋణ మాఫీకి సంబంధించి అర్హుల యొక్క జాభితా వ్యవసాయ శాఖ ద్వారా బ్యాంకులకు తెలియపరచడం జరుగు తుందని అన్నారు.

## ఆగస్టు చివరినాటికి రూ.2 లక్షల లోపు

# రుణాలు మాఫీ

**మొదటి పేజీ తరువాయి...**

విడుదల కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా నల్గొండ జిల్లా కేంద్రంలో ఎం ఎన్ ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన రైతు రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమానికి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హైదరాబాద్ నుండి ఆయా జిల్లాల లోని రైతులతో రుణమాఫీపై ముఖాముఖి మాట్లాడారు. నల్గొండ జిల్లా, తిప్పర్తి మండలానికి చెందిన రాజు అనే రైతుతో సైతం రాష్ట్ర ముఖ్యమంత్రి రుణమాఫీ పై మాట్లాడారు ఈ సందర్భంగా రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ సందర్భంగా నిర్వహిస్తున్న సదస్సులో భాగంగా 5 కిలో మీటర్ల మేర నల్గొండ జిల్లా కేంద్రంలో ర్యాలీ తీయడం జరిగిందని, తనే స్వయంగా ట్రాక్టర్ నడుపుతూ వేదిక వద్దకు రాగా, వేలాది మంది రైతులు స్వచ్ఛందంగా తరలివచ్చారని తెలిపారు. రైతు రుణమాఫీ ద్వారా నల్గొండ జిల్లాలో 83121 మంది రైతుల బ్యాంకు ఖాతాలలో 78,757 కుటుంబాలకు రుణమాఫీ జరిగిందని, 481.63 కోట్ల రూపాయలు ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం నల్గొండ జిల్లాకు కేటాయించిందని మంత్రి వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం 31 వేల కోట్ల రూపాయల రైతుల రుణాలు మాఫీ చేయడం దేశ చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో చేసిన సాహసోపేత కార్యక్రమం అన్నారు. రైతులు అప్పులపాలు కాకూడదన్న ఉద్దేశంతోనే రుణమాఫీ కార్యక్రమాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. పేదవాడికి, ఆపదలో ఉన్న వాడికి ప్రజలకు ఎల్లప్పుడూ తను అండగా ఉంటానని, రుణ మాఫీ కింద అత్యధికంగా నల్గొండ జిల్లాకు 481.63 కోట్ల రూపాయలు రాష్ట్రంలోనే అత్యధికంగా ఎక్కువ మొత్తంలో నిధులు వచ్చింది నల్గొండ జిల్లాకే నని, రాబోయే రోజులలో వివిధ పథకాల కింద మరిన్ని ఎక్కువ నిధులు తీసుకువచ్చి జిల్లా ప్రజలకు అండగా ఉంటానని తెలిపారు. రుణమాఫీకి సంబంధించి రైతుల ఖాతాలలో నిధులు జమ కాకపోయినా, లేదా ఎవరైనా బ్యాంకరు పాత బాకీ కింద జమ చేసుకున్న నేరుగా తనకు గాని, జిల్లా కలెక్టర్ కు గాని ఫోన్ చేయవచ్చని మంత్రి వెల్లడించారు. మరో వారం రోజుల్లో లక్షన్నర లోపు రుణాలు ఉన్న వారి రైతుల రుణాలు మాఫీ అయితాయని, ఆ తర్వాత వారంలో 2 లక్షల వరకు రుణాలు ఉన్న రైతుల రుణమాఫీ చేయడం జరుగుతుందని, ఆగస్టు చివరినాటికి రెండు లక్షల లోపు రుణాలు ఉన్న రైతులందరి రుణాలను మాఫీ చేస్తామని స్పష్టం చేశారు. జిల్లాలో పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పన, తరగతి గదుల నిర్మాణం వంటి వాటికీ 60 కోట్ల రూపాయలతో పనులు చేపట్టడం జరిగిందని, అన్ని పాఠశాలల్లో డిజిటల్ తరగతుల నిర్వహణకు సమాలోచన చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. ఎస్ ఎల్ బి సి సొరంగం , బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టు పూర్తి కోసం గ్రీన్ ఛానల్ లో నిధులను పెట్టించి 26 నెలల్లో పనులు పూర్తిచేసేలా రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారని మంత్రి వెల్లడించారు. జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రైతు పంట రుణాల మాఫీలో భాగంగా లక్ష రూపాయల లోపు రుణాలు ఉన్న రైతులందరికీ ఈరోజే వారి బ్యాంకు ఖాతాలలో నిధులు జమ అవుతాయని తెలిపారు.

ఈ విషయమై గురువారం ఉదయమే బ్యాంకర్లతో సమావేశం నిర్వహించడం జరిగిందని, లక్ష వరకు రుణమాఫీ ఖాతాలలో జమ చేయాలని ఎట్టి పరిస్థితులలో రైతు రుణమాఫీ నిధులను ఇతర లోన్లకు పట్టుకోవద్దని స్పష్టం చేశామని, నేరుగా రైతుల ఖాతాలోని వేయాలని, రైతులను ఇబ్బందులు పెట్టవద్దని కోరినట్లు తెలిపారు. ఏదైనా సాంకేతిక సమస్య వల్ల రైతుల ఖాతాలలో నిధులు జమ కానట్లయితే జిల్లా స్థాయిలో ఐదు మంది అధికారులతో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని ,ఆ సెల్ లో ఏర్పాటు చేసిన సెల్ ఫోన్ నెంబర్ 7288800023 నంబర్ కు ఫోన్ ద్వారా సంప్రదించాలని ఆయన కోరారు. వచ్చే సోమవారం నుండి వారం రోజులపాటు రుణమాఫీ పొందిన రైతుల రుణాలను రెన్యువల్ చేసే స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని చేపట్టాలని బ్యాంకర్లతో కోరినట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, మాజీ జెడ్పిటిసి, మార్కెట్ కమిటీ చైర్మన్,ఇతర ప్రజా ప్రతినిధులు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్, వ్యవసాయ అధికారులు, తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఆధ్వర్యంలో అంబరాన్నింటిన 'రుణమాఫీ' సంబరాలు

**మొదటి పేజీ తరువాయి...**



రాజీవ్ చౌక్ వద్ద రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి ల చిత్రపటాలకు పాలతో, పూలతో అభిషేకం చేశారు. భారీ ఎత్తున బాణాసంచాతో, డీజే మోతలతో ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ వరంగల్ డిక్లరేషన్ కు కట్టుబడిన కాంగ్రెస్, రేవంత్ రెడ్డి సర్కార్ రాష్ట్రవ్యాప్తంగా ఏకకాలంలో 31 వేల కోట్ల రూపాయల రుణమాఫీ ప్రకటించింది అన్నారు.మొదటి విడతగా లక్ష రూపాయల లోపు రుణాలను మాఫీ చేస్తున్నట్లు తెలిపారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో మొదటి విడతగా 12,975 మంది రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ జరిగిందన్నారు. అనంతరం లక్షన్నరలోపు,ఆపై రెండు లక్షల రుణమాఫీ ఆగస్టు 15 లోపు ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ సర్కార్అమలు చేస్తుందని అన్నారు. రైతు సంక్షేమం కోసం పాటుపడే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, సరైన నిధులు లేకపోయినప్పటికీ మాట ఇచ్చి మడమ తిప్పకుండా రైతు రుణమాఫీ ప్రకటించడం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఇతరుల మభ్యపెట్టే మాటలు నమ్మవద్దని, రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ సర్కార్, మిర్యాలగూడ నియోజకవర్గానికి బి ఎల్ అర్ అండగా ఉండి, అభివృద్ధిని కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో జి. శ్రీనివాసరావు, అగ్రికల్చర్ ఏ డి పోరెడ్డి నాగమణి,తహసిల్దార్ హరిబాబు,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, గాయం ఉపేందర్ రెడ్డి, మండల పార్టీల అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# పోడు భూమి రైతులకు పట్టాలు ఇవ్వాలి

**సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు**




చింతలపాలెం జులై 18 (ప్రజా జ్యోతి) :- పోడు భూముల్లో సెద్యం చేసుకుంటున్న ప్రతి ఒక్క రైతుకు పట్టాలు ఇవ్వాలని సూర్యాపేట సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. చింతలపాలెం మేళ్లచెరువు మండలాల నిర్మాణ కౌన్సిల్ సమావేశం గురువారం చింతలపాలెం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ పార్టీని పటిష్ట పరుచుకొని, ప్రజా సంఘాలను ఏర్పాటు చేసి పేద ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని. చింతలపాలెం, మేళ్లచెరువు మండలాల్లో లో ఉన్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని అన్నారు, రైతులు అందించే పంట రుణమాఫీ తెల్ల రేషన్ కార్డు ఉన్నవారికి కాకుండా ప్రతి ఒక్క రైతుకి రుణమాఫీ అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సృజన మాట్లాడుతూ బిఆర్ఎస్ గత ప్రభుత్వం 10 సంవత్సరాల పాలనలో ఒక తెల్ల రేషన్ కార్డు ఇవ్వలేదని దాని ఫలితంగా నేటి ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలు అసలైన అర్హులైన లబ్ధిదారులకు చెందడం లేదని, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఉస్తేల నారాయణరెడ్డి, చింతలపాలెం మండల కార్యదర్శి చింతిరాల రవి, మేళ్లచెరువు మండల కార్యదర్శి పాపిరెడ్డి, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కోటమ్మ భీమ్ శెట్టి పద్మ, దొంగల అంకరాజు, ఎలమంద, చిత్తలూరి వీరబాబు, అబ్దుల్ భాష, గోనె అంకయ్య, గంగారెడ్డి భద్రారెడ్డి, జియాఉద్దీన్, సత్యం, రామారావు, తాళ్లూరి శ్రీను, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# ఐఎఫ్టియు రాష్ట్ర మహాసభల కరపత్రం ఆవిష్కరణ

**కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఐఎఫ్టియు నాయకులు**



ఆలేరు, జూలై 18(ప్రజాజ్యోతి): ఈనెల 21న ఖమ్మం జిల్లా ఇల్లెందులో జరిగే తెలంగాణ ప్రగతిశీల ఆటో, మోటర్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఐదవ మహాసభలను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేస్తూ ఆలేరు సిద్దేశ్వర స్వామి పాట ఎస్ డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం ఆలేరు పట్టణంలో మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ యూనియన్ అధ్యక్షుడు ఎగ్గిడి ఉప్పలయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో 10 రంగంలో పనిచేస్తున్న కార్మికులు (డ్రైవర్లు) ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకొని యూనియన్ నిర్మాణాత్మకంగా బలోపేతం చేయడం జరుగుతుందని, ఈ సందర్భంగా రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరుగుతుందని తెలిపారు. 21న జరిగే రాష్ట్ర మహాసభలకు కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాచకొండ జనార్ధన్, టాటా ఎస్ డ్రైవర్స్ యూనియన్ నాయకులు కొరుటూరి బాలరాజు, మారగాని మధు, చిమ్మి వెంకటేష్, పుప్పాల రాజేష్, గణపురం మహేష్, కందుల పరుశరాములు, జిల్లా నాయకుడు పాకాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# అబ్బురపరిచే మేధస్సుతో... ప్రపంచ రికార్డు సాధించిన బుడతడు

**కలెక్టర్ చేతులమీదుగా సర్టిఫికెట్ అందుకున్న రేయాన్స్**

ఋర్యాలగూడ, జులై 18,( ప్రజా జ్యోతి ): బుడి బుడి తప్పటడుగుల బుడతడు... వచ్చిరాని మాటల 2సంవత్సరాల 8నెలల చిన్నారి... తన మేధస్సు తో ప్రపంచ రికార్డు సాధించి అబ్బురపరుస్తున్నాడు. మిర్యాలగూడ పట్టణానికి చెందిన ఒరుగంటి పవన్ కుమార్, రూప రేణుక దంపతుల కుమారుడు రేయాన్స్ దేశాల పేర్లు, జంతువులు పక్షుల పేర్లు, అంతరిక్షంలో గ్రహాల పేర్లు,జాతీయ చిహ్నాలు, జనరల్ నాలెడ్జ్ కి సంబంధించిన ప్రశ్నలకు 15 నిమిషాల్లో 150 ప్రశ్నలకు సమాధానాలు చెప్పి వరల్డ్ వైడ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించాడు. గురువారం జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి చేతుల మీదుగా చిన్నారికి మెడల్ సర్టిఫికెట్ ను అందజేశారు. అతి చిన్న వయసులోనే ఇంతటి ఘనత సాధించిన చిన్నారి రేయాన్స్ మేధో శక్తిని కలెక్టర్ అభినందించారు. భవిష్యత్తులో చదువులో మరింత అభివృద్ధి సాధించి ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు. చిన్నారిని పలువురు అభినందించారు.





# గౌడ సంఘం ఆధ్వర్యంలో కాటమయ్య రక్షక సేఫ్టీ కిట్లు అందజేత

**గౌడ సోదరులకు రక్షక కిట్లు అందజేస్తున్న పల్లె శ్రీనివాస్ గౌడ్**

ఆలేరు, జూలై 18(ప్రజాజ్యోతి): ఆలేరు మండలం గొంతపురి గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో గురువారం గౌడ సోదరులకు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న కాటమయ్య రక్షక సేఫ్టీ కిట్లు అందజేశారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రుణమాఫీ, గౌడ సోదరులకు సంక్షేమ పథకాలు అందజేస్తానని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాల మేరకు అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల హామీలను నెరవేర్చడం పట్ల పలువురు సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు టిపిసిసి రాష్ట్ర ప్రచారం కమిటీ ఎన్నికల కో కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. నేడు రైతుల రుణమాఫీ ప్రకటించడం పట్ల కొంతపురి గ్రామ రైతు సోదరులు సంతోషం వ్యక్తం చేస్తూ గ్రామ శాఖ అధ్యక్షుడు మూముల చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు లోడే చిన్న మల్లయ్య, మధుసూదన్ రెడ్డి, రాజాలు, నరసయ్య, బిట్కూరు మల్లయ్య, అయిలీ శ్రీను, ఐలి నర్సింలు, భాస్కర్, లింగం, కే సిద్దులు, సిద్దులు, కోరుటూరి సిద్దులు, గుమ్మడి సత్తి, సోములు, పల్లె బాలరాజు గౌడు, రైతులు, గౌడ సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కోదాడ జూనియర్ కోర్ట్ ఏజీపీగా ఎన్నికైన సుధాకర్ గౌడ్‌కు సన్మానం



కోదాడ టౌన్ జూలై 18 (ప్రజాజ్యోతి): కోదాడ జూనియర్ సివిల్ జడ్జీ కోర్టు కు ఏజీపీగా ఎన్నికైన న్యాయవాది సంపేట సుధాకర్ గౌడ్ ను కోమరబండ లో గ్రామ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు. షేక్ నాగుల్ మీరా ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నాగుల్ మీరా మాట్లాడుతూ కొమరబండ గ్రామం నుండి ఉన్నత విద్యలు అభ్యసించి న్యాయ వృత్తి చేపట్టి ఏజీపీ గా ఎదిగిన సుధాకర్ అభినంద నీయుడన్నారు.ఈ కార్యక్రమంలో పంతంగి విజయ్, చారి, సిద్దు,నాగచరణ్, సాయి, వెంకటేష్,భాను ఉన్నారు.

# డీఏలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి

**జిల్లా యుపిఎఫ్ కోశాధికారి జి వెంకటయ్య**




మోతె జూలై 18 ( ప్రజా జ్యోతి ): రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నాలుగు విడుదల చేయాలని టీఎస్ యుటిఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. జిల్లా యుటిఎఫ్ కోశాధికారి జి వెంకటయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బకాయి పడిన నాలుగు డీఏలను వెంటనే ఇవ్వాలని పి ఆర్ సి రిపోర్ట్ తెప్పించుకొని పిఆర్సి ని ఉపాధ్యాయులకు ఇంప్లిమెంట్ చేయాలని అదేవిధంగా ప్రమోషన్లు ఇవ్వగా మిగిలిన ఖాళీలను తిరిగి ప్రమోషన్లతో నింపాలని డిమాండ్ చేశారు కేజీబీవీ ఉద్యోగినులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని వెంటనే వారికి బేసిక్ పే స్కేల్స్ అమలు చేయాలని కోరారు. ఈరోజు టిఎస్ యుటిఎఫ్ సభ్యత్వ సేకరణలో భాగంగా మోతే మండలంలోని అన్ని ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలలను సందర్శించి సభ్యత్వం చేయడమే కాకుండా ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వీరారెడ్డి ,జిల్లా కార్యదర్శి పాపిరెడ్డి, మండల అధ్యక్షులు ఏల సీనయ్య , ప్రధాన కార్యదర్శి నరేందర్, మండల ఉపాధ్యక్షులు సాయి శ్యామ్ ,జిల్లా పత్రిక కన్వీనర్ బి.లాలు ,వీరన్న శ్రీను ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమ్మ మాటు అంగన్వాడి బడిబాట

## 3-6 సంవత్సరాల పిల్లలను అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించండి

మఠంపల్లి, జులై 18 ప్రజా జ్యోతి : గురువారం మఠంపల్లి మండలంలోని చెన్నై పాలెం గ్రామంలో అంగన్వాడి 1,2 కేంద్రంలో జాతీయ నూతన విద్యా విధానంలో భాగంగా నూతనంగా రాష్ట్రంలో ఏర్పడిన తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అమ్మ మాటు అంగన్వాడి బాట కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు నాగమణి, ధనలక్ష్మి మాట్లాడుతూ మూడు సంవత్సరాల నుండి 36 సంవత్సరాల పిల్లలకు అంగన్వాడి కేంద్రాల్లో ఫ్రీ స్కూల్ విద్యను ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చినదని పిల్లలందరినీ అంగన్వాడీ



కేంద్రాల్లో చేర్పించాలని తెలిపారు. ఎవరూ కూడా ఇట్టి పిల్లలను ప్రైవేటు స్కూళ్లకు పంపకుండా ప్రభుత్వం ఇస్తున్నటువంటి పౌష్టికాహారం ఫ్రీ స్కూల్ విద్యను ఉపయోగించుకోవాలని కోరారు. అంగన్వాడీ కేంద్రాల్లో పూర్వ గణిత భావనలు,ఆటపాటలతో మేధో వికాసం,శారీరక అభివృద్ధి, సృజనాత్మక, మంచి అలవాట్లు మానస మానసిక వికాసంతో కండరాల అభివృద్ధి, చిన్నారుల బరువుల పెరుగుదల అంగన్వాడీ టీచర్ల పర్యవేక్షణలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తామని వారు తెలిపారు. ఇప్పటికే ప్రభుత్వం మెరుగైన పోషక ఆహారం గర్భిణీలకు బాలింతలకు పిల్లలకు అందిస్తున్నదని వాటిని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు తో పాటు ఆశా కార్యకర్త కైక,పద్మ,సోమి, తదితరులు పాల్గొన్నారు.




# మసాయిపేట రైతు వేదికలో రుణమాఫీ సంబరాలు

యాదాద్రి భువనగిరి..

నేటి నుండి లక్ష లోపు రుణాలు మాఫీ ప్రారంభం ఈరోజు అనగా తేది 18.07.2024 న మధ్యాహ్నం 3 గంటలకు గౌరవ ముఖ్య మంత్రి వర్యులు గారిచే నేరుగా రుణమాఫీ లాంచనంగా ప్రారంభము మరియు లబ్ధిదారులతో ముఖాముఖి మాట్లాడుతారు. కావున లిమసాయిపేట రైతు వేదికలి ద్వారా రైతులు ఈ కార్యక్రమాన్ని వీక్షించొచ్చు మరియు వీడియో కాన్ఫరెన్స్ (దృశ్య శ్రవణ మాధ్యమం ) ద్వారా రుణమాఫీ రైతుల ఖాతాలకు నేరుగా డబ్బులు జమ చేయడం జరుగుతుంది. రుణమాఫీ డబ్బులు విడుదలైన రోజునే రైతు వేదికల్లో రుణమాఫీ లబ్దిదారులతో సంబరాలు జరుపుకోనున్నారు. కావున రైతులు తప్పనిసరిగా అధిక సంఖ్య లో ఇట్టి కార్యక్రమానికి హాజరుకావాలని మా మనవి.


# ఘనంగా మాజీమంత్రి జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలు

మఠంపల్లి జూలై 18 ప్రజా జ్యోతి: హుజూర్నగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి ఆదేశాల మేరకు మఠంపల్లి మండల కేంద్రంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఇరుగు పిచ్చయ్య ఆధ్వర్యంలో మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కేక్ కట్ చేసి జగదీశ్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పిచ్చయ్య మాట్లాడుతూ మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి ఉద్యమం సమయం నుండి మాజీ సీఎం కేసీఆర్ వెంట నడిచి పార్టీకి మరియు రాష్ట్రానికి ఎంతో మేలు చేశారని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో మఠంపల్లి మండల మాజీ పార్టీ అధ్యక్షుడు కోలాహలం కృష్ణంరాజు, మాజీ సర్పంచులు కోలాహలం లక్ష్మీనరసింహారాజు,పాండు నాయక్, మాజీ ఎంపీటీసీలు కుందూరు వెంకటరెడ్డి,భూక్యా నాగు నాయక్,పార్టీ అధ్యక్షులు మామిడి శ్రీను,హరిచంద్ నాయక్,మాజీ ఉపసర్పంచ్ చిన్నపంగు రాజీవ్, సోషల్ మీడియా కన్వీనర్ బేత శివారెడ్డి,మఠంపల్లి గ్రామ ప్రధాన కార్యదర్శి ఆరాల నాగరాజు,బిఆర్ఎస్ నాయకులు భూక్యా బాబు నాయక్,గుండెపంగు సురేష్,చిన్నపంగు నాగబాబు మరియు పలువురు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# డ్రగ్స్ నివారణపై అవగాహన కార్యక్రమం

తిరుమలగిరి జూలై 18 (ప్రజా జ్యోతి) : నాగారం సర్కిల్ ఇన్స్పెక్టర్ రఘువీర్ రెడ్డి , యస్ ఐ తిరుమలగిరి సత్యనారాయణ ఆధ్వర్యంలో తిరుమలగిరి మున్సిపల్ పరిధిలోని మహాత్మ జ్యోతి బాపులే బీసీ వెల్ఫేర్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్ లో డ్రగ్స్ నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు .డ్రగ్స్ నివారణ కు తీసుకోవాల్సిన చర్యలు , పిల్లల ప్రవర్తన పై ఎల్లప్పుడూ



నిఘా ఉంచాలని, అనుమానం వుంటే పోలీస్ వారికి తెలియజేయాలని కోరారు , ఈ కార్య క్రమం లో ప్రిన్సిపాల్ సునీత ఇతర టీచర్లు 300 మంది విద్యార్థులు మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఎన్నికల హామీల అమలుకై వ్యవసాయ కార్మికులు పోరాడాలి

## వ్యవసాయ కార్మిక సంఘం నేత ధనుంజయ నాయుడు డిమాండ్

మఠంపల్లి జూలై 18 ప్రజా జ్యోతి : ఎన్నికల సందర్భంగా వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తామని నేటి ముఖ్యమంత్రి నాటి సభలో హామీ ఇచ్చారని, ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ప్రభుత్వాన్ని కోరారు. గురువారం నాడు ఆయన మఠంపల్లి మండల కేంద్రంలో మండల సిపిఐ కార్యదర్శి అమరారపు పున్నయ్యతో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ పేదలకు ఇండ్లస్థలాలు,ఇండ్ల నిర్మాణానికి ఆరు లక్ష రూపాయలు అందించాలని,ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కొరకు ప్రభుత్వం ఐదు లక్షల ఆర్థిక సహాయం ప్రకటించిందని,కానీ దారిద్ర్యరేఖకు దిగువన జీవిస్తున్న వ్యవసాయ కార్మికులకు అదనంగా మరో లక్ష రూపాయలు అందించి ఆదుకోవాలని,వ్యవసాయ కార్మికులకు జీవించేందుకు రెక్కలు తప్ప మరి ఇతర జీవనాధారం లేదని,వ్యవసాయ%శీ% యాంత్రీకరణ అయిన తరువాత వ్యవసాయ కార్మికులకు చేసేందుకు పని దొరకక పట్టణాలకు వలస వెళుతున్నారనిపట్టణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేయడం వల్లవారి పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణ ప్రాంతాల్లోని స్లమ్ ఏరియాలో జీవిస్తున్న వ్యవసాయ కార్మికుల కుటుంబాల వారికి ఉపాధి హామీ పథకాన్ని వర్తింపజేసేవిధంగా ప్రభుత్వం చట్టం చేయాలని,గత పది సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంలో రేషన్ కార్డు ఇవ్వకుండా గత పాలకులు ప్రజలను నానా ఇబ్బందులు పెట్టారనితక్షణమే అర్హత కలిగిన అందరికీ నూతన రేషన్ కార్డుల జారీ ప్రక్రియను ప్రారంభించాలని,ఆగస్టు మూడు మరియు నాలుగవ తేదీలలో వేములవాడలో జరగనున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ధనుంజయ నాయుడు కోరారు.



# రాయల చంద్రశేఖర్‌కు సిపిఐ ఎంఎల్ నివాళులు

## రాయల చంద్రశేఖర్ చిత్రపటం



ఆలేరు జూలై 18(ప్రజాజ్యోతి): పి డి ఎస్ యు సీనియర్ నాయకుడు కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ ఆకస్మిక మరణం పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ సిపిఐ ఎంఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేక వెంకట్రామిరెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామానికి చెందిన రాయల చంద్రశేఖర్, విద్యార్థి దశ నుండే విప్లవ రాజకీయాలకు ఆకర్షితులై పిడిఎస్యులో చేరి విద్యార్థి ఉద్యమాలకు నాయకత్వం వహించాడని తెలిపారు. విద్యార్థి ఉద్యమం నుండి రైతాంగ ఉద్యమ వరకు రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎదిగాడని, నిత్యం నిరుపేద, మధ్యతరగతి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై విరమణ వేరుగాని పోరాటాలు చేశాడని తెలిపారు. అనేక నిర్బంధాల నుండి ఎదుర్కొని గుండె ధైర్యంతో ముందుకు సాగాడని అతని ఆకస్మిక మరణం పట్ల ఉద్యమకారులకు నిరాశ కలిగినట్లు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యవర్గం జోహార్లు అర్పిస్తున్నట్లు తెలిపారు.

# అనుమానాస్పద వ్యక్తుల నుండి వచ్చే ఫోన్ కాల్స్‌కు రైతులు స్పందించి మోసపోవద్దు

## జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి



నల్లగొండ జులై 18(ప్రజాజ్యోతి): రుణమాఫీ కి సంబంధించి బ్యాంకు ఖాతా నంబరు, ఓటిపి నంబర్లు చెప్పాలని అనుమానాస్పద వ్యక్తుల నుండి వచ్చే ఫోన్ కాల్స్ కు రైతులు స్పందించి మోసపోవద్దని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి కోరారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా బ్యాంకర్లతో రైతుల పంట రుణమాఫీ పై జరిగిన సమావేశం సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో అనేకమంది సైబర్ నేరగాళ్లు వివిధ రకాల మోసాలకు పాల్పడుతున్నారని,ఇందులో భాగంగా మీ పంట రుణమాఫీకి సంబంధించి బ్యాంకు ఖాతా నెంబర్ చెప్పాలని, ఓటిపి చెప్పాలని, అలాగే ఆధార్ కార్డు నంబర్ చెప్పాలని బ్యాంకు నుండి మాట్లాడుతున్నామని చెప్పి మోసం చేస్తారని, అందువల్ల ఎట్టి పరిస్థితులలో వారి మాటలను నమ్మి వివరాలను ఇవ్వవద్దని ఆయన కోరారు. ఒకవేళ రుణమాఫీకి సంబంధించి ఏవైనా అనుమానాలు, సందేహాలు ఉన్నట్లయితే,వివరాలకు నేరుగా జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ఫోన్ నంబర్ 7288800023 ద్వారా వారి సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని,అలాగే బ్యాంకులను సంప్రదించి వారు రుణమాఫీ పొందింది లేనిది వారి ఖాతాలో నిధులు జమైంది లేనిది తెలుసుకోవచ్చని అంతేకాక వ్యవసాయ అధికారులు, బ్యాంక్ అధికారుల ద్వారా మాత్రమే వివరాలు తెలుసుకోవాలని ఆయన స్పష్టం చేశారు.

# రైతుబంధు నిధులను దారి మళ్లించి రుణమాఫీ చేస్తుండ్రు



నాంపల్లి,జులై,18(ప్రజాజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ చేసినమని చెప్పి గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం రైతుబంధు నిధులనే దారి మళ్ళించి రుణమాఫీ అని చెప్పేసి చెప్తున్నాడని స్థానిక తాజా మాజీ సర్పంచ్ బాసిపాక రామన్న అన్నారు. గురువారం సుంకిశాలలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. గత కేసిఆర్ ప్రభుత్వం ఇచ్చినట్టు ఎకరానికి రూ. 5000 చొప్పున ఒక విడతకు రైతుబంధు కోసం ఇచ్చే మొత్తం రూ. 7400 కోట్లు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేసినామని చెప్పే మొత్తము లక్షలోపు రైతులకు మీరు చెల్లించేది రూ. 6,800 కోట్లు మాత్రమే అన్నారు. వానకాలం ఇచ్చే రైతుబంధు నిధులు ఇవ్వకుండా ఆ నిధులను దారి మళ్ళించి ఇవ్వాళ రైతుల కోసం రైతు రుణమాఫీ అని చెప్పి గొప్పలు చెబుతున్నారు .అయ్యా మీరు ముఖ్యమంత్రి రైతు రాజ్యమని చెప్తున్నారు .కానీ ఇవాళ రైతులు వానాకాలం సీజన్ అయిపోతున్నది.ఇంతవరకు మీరు రైతుబంధు ఇవ్వలేదు. మరి ఇస్తరా.. ఇవ్వరా..?అని చెప్పేసి రైతుల పక్షాన భారత రాష్ట్ర సమితి తరపున అడుగుతున్నాం.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు మాద లచ్చయ్య,జనరల్ సెక్రటరీ అందుగుల వెంకటయ్య, రైతు సంఘం అధ్యక్షుడు కొత్తగొల్ల శ్రీరాములు, గౌడ సంఘం అధ్యక్షులు వీనపల్లి జంగయ్య, ఎరకల ఆంజనేయులు, కడారి ఈదయ, మేకల రామకృష్ణ, యూత్ అధ్యక్షులు నేతల కిరణ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సంక్షేమం కోసం నిరంతరం కృషి

**పి ఆర్ టి యు అధ్యక్షులు నామిరెడ్డి మహేందర్ రెడ్డి**

పిఆర్టియు సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నట్లు పిఆర్టియు అధ్యక్షులు నామిరెడ్డి మహేందర్ రెడ్డి అన్నారు. తిప్పర్తి మండలంలోని పలు ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో పి ఆర్ టి యు 2024-25 సంవత్సరపు సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగింది. సభ్యత్వ నమోదు కు ఉపాధ్యాయుల నుండి మంచి స్పందన రావడం చాలా ఆనందంగా ఉంది. పి ఆర్ టి యు సంఘం ఉపాధ్యాయ సంక్షేమం కోసం రాష్ట్ర శాఖ తీసుకుంటున్న చర్యలు మరియు సాధించిన సమస్యలను వివరించడం జరిగింది. రాబోవు ఎమ్మెల్సీ ఎన్నికల్లో మన సంఘ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటే పెండింగ్ పనులన్నింటినీ పూర్తి అయ్యే అవకాశం ఉంటుందని తెలియజేయడం జరిగింది. మండలంలో మన మండల శాఖ ఉపాధ్యాయులకు మరియు పాఠశాలల అభివృద్ధి కోసం నిరంతర కృషి చేస్తున్నారు అని ఉపాధ్యాయులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నామి రెడ్డి మహేందర్ రెడ్డి మరియు పగిడోజు నాగ భుషణా చారి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు చిటుప్రోలు సదానందం , జిల్లా నాయకులు గుర్రం రవి, కంచర్ల తిరుమల్




# రుణమాఫీ పొందిన రైతులందరికీ తిరిగి బ్యాంకు రుణాలను రెన్యువల్ చేయాలి

**లక్ష రూపాయల లోపు పంట రుణాలు పొందిన రైతులందరి రుణమాఫీ మొత్తం వారి ఖాతాలలో జమ చేయాలి**

**రుణమాఫీకి సంబంధించి ఏదైనా సాంకేతిక సమస్యలతో రైతులు బ్యాంకులకు వచ్చినప్పుడు వారికి సహాయం చేయాలి**

**జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి**




నల్లగొండ జులై 18(ప్రజాజ్యోతి): ప్రతినిధి :- సోమవారం నాటికి లక్ష రూపాయల లోపు పంట రుణాలు పొందిన రైతులందరి రుణమాఫీ మొత్తం వారి ఖాతాలలో జమ చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి బ్యాంకర్లతో కోరారు. గురువారం ఆయన కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా బ్యాంకర్ల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పంట రుణమాఫీకి సంబంధించి ఈనెల 15న జీవో జారీ చేయడం జరిగిందని, 2 లక్షల రూపాయల వరకు పంట రుణాలు పొందిన రైతుల రుణాలు మాఫీ చేసేందుకు ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. ఇందులో భాగంగా ముందుగా గురు, శుక్రవారాలలో లక్ష రూపాయల వరకు రుణాలు ఉన్న రైతుల ఖాతాలలో పంట రుణమాఫీ మొత్తం జమ చేసేందుకు ప్రభుత్వం నిధులు విడుదల చేస్తున్నదని తెలిపారు. అందువల్ల బ్యాంకర్లు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా సోమవారంలోపు లక్ష రూపాయల లోపు పంట రుణాలు తీసుకొన్న రైతులందరి రుణాలను మాఫీ చేయాలని కోరారు. ఎట్టి పరిస్థితుల్లో రుణమాఫీ మొత్తాన్ని ఇతర లోన్లకు జమ చేయకూడదని ఆయన అన్నారు. అలాగే రుణమాఫీకి సంబంధించి ఏదైనా సాంకేతిక సమస్యలతో రైతులు బ్యాంకులకు వచ్చినప్పుడు వారికి సహాయం చేయాలని, ఇందుకుగాను అన్ని బ్యాంకులలో నోడల్ అధికారులను నియమించాలని చెప్పారు. సోమవారం నాటికి లక్ష రూపాయల లోపు రుణమాఫీ చేయడంతో పాటు, రుణమాఫీ పొందిన రైతులందరికీ తిరిగి బ్యాంకు రుణాలను రెన్యువల్ చేయాలని ఆదేశించారు. వచ్చే సోమవారం నుండి వారం రోజులపాటు "రుణాల రెన్యువల్ డ్రైవ్" నిర్వహించాల్సిందిగా ఆయన ఆదేశించారు. పంట రుణమాఫీ కి సంబంధించి సమస్యలను పరిష్కరించేందుకుగాను జిల్లా స్థాయిలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, ఎవరైనా రైతులు వారి పంట రుణాలకు సంబంధించి ఏవైనా సందేహాలు తలెత్తినట్లయితే కంట్రోల్ రూమ్ నెంబర్ 7288800023 కు ఫోన్ చేసి తెలియజేయాలని ఆయన సూచించారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కార్యాలయం తో పాటు, సహాయ సంచాలకులు,మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో సైతం ఫిర్యాదుల పరిష్కారం కోసం గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని, అక్కడ కూడా రైతులు రుణమాఫీ కి సంబంధించిన సమస్యలను వారి దృష్టికి తీసుకురావచ్చని ఆయన తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ మాట్లాడుతూ లక్ష రూపాయల లోపు పంట రుణాలు పొందిన రైతులు జిల్లాలో 83, 000 మంది ఉన్నారని, ఇందుకుగాను ప్రభుత్వం 453 కోట్ల రూపాయలు ఒకేసారి వారి ఖాతాలలో జమ చేయనున్నట్లు ఆయన తెలిపారు. రుణాలు పొందిన రైతుల జాబితాను ఇదివరకే బ్యాంకు లకు పంపించడం జరిగిందని, మండల వ్యవసాయ అధికారుల ద్వారా రైతులందరికీ గ్రామాలలో సమాచారాన్ని అందజేసినట్లు ఆయన తెలిపారు. అనంతరం బ్యాంకుల అనుసంధానం తో అమలు చేసే యూనిట్ల గ్రౌండింగ్ పై సమావేశంలో సమీక్షించారు. ఈ సందర్భంగా ఎల్డీఎం శ్రామిక్ మాట్లాడుతూ 2023- 24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి జిల్లాలో వ్యవసాయ, అనుబంధ రంగాలలో 6479 కోట్ల రూపాయల రుణాల లక్ష్యానికి గాను, 7417 కోట్ల రూపాయల రుణాలు ఇచ్చి 115 శాతాన్ని లక్ష్యాలను సాధించడం జరిగిందని, ప్రత్యేకించి పంట రుణాల కింద 95% రుణాల లక్ష్యాలను సాధించామని, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా ఎంటర్ప్రైజెస్ కింద 300 శాతం లక్ష్యాలుసాధించామని తెలిపారు. గత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ప్రాధాన్యత, ప్రాధానయేతర రంగాలలో 200 శాతం లక్ష్యాలను సాధించామని వెల్లడించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి బ్యాంకర్లు ఇస్తున్న సహకారం పట్ల అభినందనలు తెలిపారు. అదేవిధంగా ఎం ఎస్ ఎం ఈ రంగంలో 300 శాతం లక్ష్యాలను సాధించడం పట్ల కూడా ఆయన బ్యాంకర్లను అభినందిస్తూ ఇదే ఒరవడిని భవిష్యత్తులో సైతం కొనసాగించాలని చెప్పారు. ప్రత్యేకించి స్వయం సహాయక మహిళా సంఘాలకు బ్యాంకుల అనుసంధానంతో ఇచ్చే రుణాలలో నల్గొండ జిల్లాలో 260 కోట్ల రూపాయల రుణాలను ఇచ్చి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉండడం పట్ల ఆయన అభినందించారు. బ్యాంకుల ద్వారా ఆయా పథకాల కింద ప్రత్యేకించి ఆర్థిక చేయూత కింద సబ్సిడీ పొంది ఇంకా యూనిట్లు గ్రౌండ్ చేయని లబ్ధిదారుల జాబితాను తయారు చేసి ఆ జాబితా ఆధారంగా గ్రామాలకు వెళ్లి యూనిట్లు గ్రౌండ్ అయ్యేవిధంగా సంబంధిత సంక్షేమ శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని, ఈ విషయంలో బ్యాంకర్లు సైతం దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఆగస్టు మొదటి వారం నాటికి సబ్సిడీ పొందిన లబ్ధిదారులందరూ యూనిట్లు పొందే విధంగా చూడాలని, ఒకవేళ ఎవరైనా లబ్దిదారు సహకరించనట్లైతే రెవెన్యూ రికవరీ చట్టం కింద సబ్సిడీ మొత్తాన్ని తిరిగి తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. బ్యాంకర్లు వైద్య, ఆరోగ్యం, విద్య రంగాలలో సామాజిక బాధ్యత కింద సహకారం అందించాలని, ఇందులో భాగంగా ఆసుపత్రులు, విద్యాసంస్థల నిర్వహణకు ముందుకు రావాల్సిందిగా జిల్లా కలెక్టర్ కోరారు. ఈ విషయమై ప్రతి బ్యాంకు ఆసుపత్రి లేదా ఒక విద్యాసంస్థను దత్తత తీసుకొని నిర్వహణ చేసేలా ప్రణాళిక రూపొందించాలని, వారంలో అన్ని బ్యాంకుల ద్వారా సిఎస్ఆర్ కింద చేపట్టే పనుల జాబితా రూపొందించి పని ప్రారంభించే విధంగా చర్యలు చేపట్టాలని ఎల్డిఎం శ్రామిక్ ను ఆదేశించారు. డిఆర్డిఓ నాగిరెడ్డి, ఎస్బిఐ రీజినల్ మేనేజర్ ఆలీముద్దీన్, నాబార్డ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ వినయ్ కుమార్, ఆర్బిఐ ఏజీఎం సాయి తేజ రెడ్డి మాట్లాడారు....అనంతరం జిల్లా కలెక్టర్ 15811.91 కోట్ల రూపాయల అంచనాలతో రూపొందించిన 2024- 25 జిల్లా వార్షిక రుణ ప్రణాళికను విడుదల చేశారు. ఈ సమావేశానికి వివిధ బ్యాంకుల నియంత్రణ అధికారులు, కో-ఆర్డినేటర్లు, ఆయా శాఖల అధికారులు హాజరయ్యారు.

# మాదకద్రవ్యాల నేరాలపై అవగాహన సదస్సు

**విలువలతో కూడిన విద్యతోనే ఉన్నత స్థానం**

**చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి**

**మాదకద్రవ్యాల నిర్మూలన కు ప్రతి ఒక్కరు కృషి చేయాలి**

**చింతలపాలెం ఎస్సై సైదిరెడ్డి**

చింతలపాలెం జూలై 18 (ప్రజా జ్యోతి) :- మాదకద్రవ్యాలు వల్ల కలిగే నష్టాలను పిల్లలు వారి తల్లిదండ్రులకు వివరించాలని చింతలపాలెం ఎస్సై సైదిరెడ్డి అన్నారు. చింతలపాలెం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు మాదకద్రవ్యాల నేరాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విలువలతో కూడిన విద్యను నేర్చుకోవాలని, విద్యార్థులు మాదకద్రవ్యాల కు దూరంగా ఉండాలని అన్నారు. మాదకద్రవ్యాల వలన విచక్షణ కోల్పోయి కొంతమంది నేరాలకు పాల్పడుతున్నారని, వారిని చట్టపరంగా శిక్షిస్తున్నామని, విద్యార్థులు అది గమనించి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. మాదక ద్రవ్యాలను అరికట్టడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని. యువత గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలై తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, అలాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చెప్పిన సూచనలు వింటూ ఉన్నత స్థానానికి చేరుకోవాలని. జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించి తల్లిదండ్రులకు, దేశానికి మంచి పేరు తీసుకోవాలని కోరారు. గంజాయి, డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలు అమ్ముతున్న వారి వివరాలు పోలీసులకు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎన్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు దేవిరిశెట్టి నారాయణ తదితరులు పాల్గొన్నారు.



అనుమానిత వ్యక్తుల సమాచారం పోలీసులకు చెరవేయాలిగ్రామాల్లో ఎవరైనా కొత్తగా నెంబర్ ప్లేట్ లేని వాహనాలతో అనుమానిత వ్యక్తులు సంచరిస్తుంటే వారి సమాచారం పోలీసులకు అందించాలని, అదే విధంగా రైతు రుణ మాఫీ పేరిట వచ్చే మోసపూరిత లింకులు, అప్ లు క్లిక్ చేయవ్వద్దని, అన్ లైన్ మోసానికి గురైతే వెంటనే సైబర్ క్రైమ్ పోలీసులకు సమాచారం అందించాలని ఒక ప్రకటనలో తెలిపారు.

# సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు స్ఫూర్తిని అందించాలి

## విద్యార్థులు స్నేహ భావం తో వుండి సహకారం అందించుకోవాలి.

కోదాడ టౌన్ జూలై 18 ( ప్రజా జ్యోతి): జూనియర్ కాలేజీలలో కొత్త చేరే జూనియర్ విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు మార్గదర్శనం వహించి, వారితో స్నేహభావం తో మెలగాలని కోదాడ ఎన్ ఆర్ ఎస్ కాలేజ్ చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి అన్నారు. కోదాడ పట్టణంలోని ఎన్ ఆర్ ఎస్ జూనియర్ కాలేజీ లో గురువారం జూనియర్ విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు వెల్కమ్ పార్టీ





నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొత్తగా కాలేజీ లో చేరే విద్యార్థుల్లో కాలేజీ పట్ల వున్న భయాందోళన లు తొలగించేందుకు, వారు కాలేజీ వాతావరణానికి అలవాటు పడేందుకు వెల్కమ్ పార్టీలు ఉపయోగపడతాయన్నారు. సీనియర్ విద్యార్థులు జూనియర్స్ కు విద్యా స్ఫూర్తిని అందించాలని, జూనియర్ విద్యార్థులు సీనియర్ల సలహాలు సద్వినియోగం చేసుకొని చదువులో రాణించాలని కోరారు. సీనియర్, జూనియర్ విద్యార్థులు పరస్పరం సహకారం అందించుకొని కాలేజ్ కు మంచి పేరు తేవాలని కోరారు. అనంతరం కాలేజ్ కు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కాలేజ్ డైరెక్టర్ మనోహర్ రెడ్డి, కరస్పాండెంట్ వేణుగోపాల రావు, వైస్ ప్రిన్సిపల్ జీ వీ, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, కాలేజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకోవడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

నడిగూడెం, జులై 18, ప్రజాజ్యోతి: ఇచ్చిన మాట నిలబెట్టుకోవడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు దున్న శ్రీనివాస్ అన్నారు.రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన సందర్భంగా గురువారం మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇరిగేషన్, పౌరసరఫరాల శాఖా మాత్యులు నలమాద ఉత్తంకుమార్ రెడ్డి, కోదాడ శాసనసభ్యురాలు నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ వరంగల్ డిక్లరేషన్ లో ప్రకటించిన ఏకకాలంలో రెండు లక్షల మాఫిని తెలంగాణలో నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేయటం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, క్యాబినెట్ మంత్రులకు ప్రభుత్వానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీనితప్పకుండా అమలు చేస్తుందన్నారు. ఆగస్టు 15 నాటికి పూర్తిస్థాయిలో రుణమాఫీ చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతుల పక్షపాతి అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలోయూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి గుండు మహేందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎలుగురి నాగరాజు, కాసాని శివకృష్ణ, దున్న దినేష్, కాసాని భిక్షం, ఎలుగూరి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు..






# రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం హర్షనీయం

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

తిరుమలగిరి జులై 18 (ప్రజా జ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం ఆర్ఎంపీలను పీఎంపీలను గుర్తించి వారికి ఉచిత శిక్షణ ఇస్తామని ప్రకటించడం హర్షనీయమని ఆర్.ఎం.పి, పిఎంపి తిరుమలగిరి మండల అధ్యక్షుడు జలగం రామచంద్రన్ గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్థ వద్ద సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, దామోదర్ రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యుడు మందుల సామెల్ ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి నాగరాజుగౌడ్ ట్రెజరర్ శ్రీనివాస్ ఉపాధ్యక్షుడు రమేష్ నాయక్ జిల్లా కోశాధికారి జేరుపోతుల లక్ష్మణ్ గౌడ్ పప్పుల వెంకన్న మద్దెల రవి వేరుపుల వెంకన్న పులుసు శేఖర్ మడుపు వెంకటేశ్వర్లు జక్కుల నాగరాజు భువనగిరి లక్ష్మణ్ భాషని లక్ష్మణ్ అంజి యాదగిరి గిరి గౌడ్ ఆలేటి శంకర్ జబ్బారు చిలక శ్రీనివాస్ బాష్పాల మహేందర్ బొడ్డు సుందర్ శ్రీకాంత్ సోమేష్ బిస్వాస్ రెహమాన్ మంజుల మమత నిర్మల సంగీత హరిత మాధవి కనకధారా ఐలయ్య లక్ష్మయ్య బిక్షం శంబయ్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా జగదీశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు

తిరుమలగిరి జూలై 18 (ప్రజా జ్యోతి) : తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలకపాత్ర పోషించిన మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు ఉమ్మడి జిల్లా అభివృద్ధి ప్రదాత గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం నాడు తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా వద్ద తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ ఆదేశానుసారం బి ఆర్ఎస్ పార్టీ తిరుమలగిరి మండల శాఖ అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్



కుమార్, మాజీ సర్పంచులు ఆకుల వీరయ్య, బిఆర్ఎస్ నాయకులు సంకేపల్లి నారోత్తం రెడ్డి,కందుకూరి బాబు, బర్ల వెంకన్న , మోడపు సురేందర్, వీరయ్య ,యాకూబు నాయక్ కందుకూరి ప్రవీణ్ ,ఫతేపురం త్రిశూల్ పనికర యాదగిరి మూల వెంకటరెడ్డి ,నరేష్ గౌలుసుల మల్లయ్య జంపాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# రైతు రుణమాఫీతో రైతన్న ముఖంలో చిరునవ్వులు



నడిగూడెం ,జులై 18 ,ప్రజా జ్యోతి: రుణమాఫీతో రైతన్న ముఖంలో చిరునవ్వులతో ఆనందంగా ఉన్నారని మండల ప్రత్యేక అధికారి డీఎఫ్ఓ సతీష్ కుమార్ అన్నారు. ఏకకాలంలో రాష్ట్ర వ్యాప్తంగా 11.5 లక్షల మంది రైతులకు ఖాతాలో లక్ష రూపాయల జమ. చేసి రుణమాఫీ చేసిన సందర్భంగా గురువారం సాయంత్రం నాలుగు గంటలకు రాష్ట్రవ్యాప్తంగా 11.50 లక్షల మంది రైతుల ఖాతాలో లక్ష రూపాయల రుణమాఫీని నేరుగా రైతుల ఖాతాలో వేయడం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులు సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి టెలి కాన్ఫరెన్స్ నిర్వహించగా మండల అధికారులు పాల్గొన్నారు. అనంతరం మండల ప్రత్యేక అధికారి డీఎఫ్ఓ సతీష్ కుమార్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రుణమాఫీ ప్రక్రియ పూర్తి చేయాలని కోరారు. టెలి కాన్ఫరెన్స్ సమావేశానికి తాసిల్దారు హేమమాలిని, ఎంపీడీవో సయ్యద్ ఇమామ్, ఎంపీవో దుర్గాప్రసాద్, మాజీ ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు, రైతులు, నాయ కులు ఆయా శాఖల అధికారులు తదితరులు హాజరైనారు.

# తొండ రైతువేదికలో రైతు రుణమాఫీ సంబరాలు

తిరుమలగిరి జూలై 18 (ప్రజా జ్యోతి) : రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం రైతులందరికీ రెండు లక్షల రూపాయల మేరకు రుణమాఫీని చేస్తూ నిర్ణయం తీసుకొని అమలు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గురువారం నాడు తిరుమలగిరి మండల పరిధిలోని తొండ గ్రామ రైతు వేదికలో మండల కాంగ్రెస్ తో పాటు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులు సంబరాలు చేసుకున్నారు ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా మండల వ్యవసాయ




అధికారి వెంకటేశ్వర్లు తో పాటు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాలకుర్తి రాజయ్య మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరేష్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు సంక్షేమ దిశగా పాలన సాగిస్తూ నేటి నుండి రైతులకు రుణమాఫీ పథకాన్ని వర్తింపజేశారని వారన్నారు గతంలో ఎన్నికలు ఇచ్చిన హామీ మేరకు నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు రుణమాఫీ చేసి నేటి నుండే రైతుల ఖాతాలో జమ చేస్తున్నారని అన్నారు ఈ ఘనత ముఖ్యమంత్రి కే దక్కిందని వారన్నారు రైతులు తమ వ్యవసాయ పెట్టుబడి కోసం పంట రుణాల మాఫీని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ మారయ్య ఏఈఓ వెంకటరెడ్డి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దరావత్ జుమ్మిలాల్ పి ఎ సి ఎస్ చైర్మన్ పాలేపు చంద్రశేఖర్,వై నవీన్,వి గోపాల్ రెడ్డి ,ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, పత్తే పురం సుధాకర్, శాగంటి రాములు, భాస్కర్ నాయక్, డి రామోజీ జి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు



# విలువలతో కూడిన విద్యతోనే ఉన్నత స్థానం

**మత్తు పదార్థాల నిర్మూలనలో యువత భాగస్వామ్యం కావాలి.**
**చెడు వ్యసనాలకి దూరంగా ఉండాలి యువత.**
**మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి...**
**ఎస్ ఐ జి .అజయ్ కుమార్.**




నడిగూడెం ,జులై 18 ,ప్రజా జ్యోతి: డ్రగ్స్ గంజాయి తదితర మత్తుపదార్థలకు యువత అలవాటు పడి తమ జీవితాలను బలి చేసుకోవద్దని నడి గూడెం ఎస్ఐ సూచించారు. జిల్లాఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు డ్రగ్స్ నిర్మూలన అవగాహన కార్యక్రమం సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో నిర్వహించారు. మత్తు పదార్థాల నిర్మూలనలో యువత భాగస్వామి కావాలని కోరారు. విద్యార్థులందరూ కూడా డ్రగ్స్, గంజాయి తదితర ఆరోగ్యానికి హానికరమైన పదార్థాల గురించి తెలుసుకొని వాటికి దూరంగా ఉండాలని కోరారు. చదువుకున్న విద్యార్థులు అందరూ తాము డ్రగ్స్ కు దూరంగా ఉండటమే కాకుండా సమాజంలోని తమ కుటుంబంలోని మిగతా వారందరిని, స్నేహితులను కూడా మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా కృషి చేయాలని ఆకాంక్షించారు.ప్రతి కళాశాలలో, హై స్కూల్ లో యాంటీ డ్రగ్స్ కమిటీలు ఏర్పాటు చేస్తున్నాం అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ సి ఎచ్ వాణి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్లకు చైర్స్ బహూకరించిన కొమ్ము సోమన్న



తిరుమలగిరి జూలై 18 (ప్రజా జ్యోతి) : తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు పుట్టినరోజు వేడుక ఆదివారం నాడు పురస్కరించుకున్న సందర్భంగా అన్నయ్య మీద ఉన్న అభిమానంతో తిరుమలగిరి మండలం గుండెపురి అంగన్వాడి సెంటర్లకు 15000 వేల రూపాయల విలువగల పిల్లల చైర్స్ ఆట వస్తువులు పలకలు మరియు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్ పలకలు పెన్సిల్స్ అంగన్వాడి టీచర్స్ పానుగంటి స్వప్న ప్రాథమిక పాఠశాల హెచ్ఎం అంజయ్య ఉపాధ్యాయులు సుందర్ కు అందజేసిన కొమ్ము సోమన్న ఈ కార్యక్రమంలో పాల్గొన్న తిరుమలగిరి మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కుర్ర శ్రీను గుండెపురి గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షులు బొడ్డు బాలకృష్ణ కొమ్ము వీరేష్ కొమ్ము గణేష్ కొమ్ము రాకేష్ మాతంగి గణేష్ తదితరులు పాల్గొన్నారు

## దొంగల బీభత్సం ఒకేరోజు రెండు ఇళ్లల్లో చోరీ

గరిడేపల్లి జూలై 18(ప్రజా జ్యోతి): సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ కు సమీపంలో రెండు ఇళ్లలో బుధవారం రాత్రి దొంగలు బీభత్సం సృష్టించారు. ఒకే రోజు వేరువేరు ప్రాంతాల్లో ఉన్న రెండు ఇళ్లల్లో చొరబడిన దొంగలు రూ.2.10 లక్షల నగదు,5 తులాల బంగారం చోరీ చేశారు.తాళాలు వేసిన ఇళ్లను గుర్తించి వాటిని టార్గెట్ చేసి దొంగతనాలకు పాల్పడ్డారు. స్థానిక ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం గరిడేపల్లికి చెందిన యనమదల రామచందర్ రాజు గత పదేళ్లుగా తన కూతురు బెంగళూరులో ఉండడంతో తన ఇంటికి తాళం వేసుకొని అక్కడికి వెళ్ళాడు.బుధవారం తిరిగి వచ్చిన ఆయన ఇంటి తలుపు తాళం పగలగొట్టి ఉండటాన్ని గుర్తించారు. బీరువాలో ఉన్న రూ.2.10 లక్షల నగదును దొంగలించినట్లు తెలిపాడు. అలాగే మండలంలోని గడ్డిపల్లి హైస్కూల్లో రికార్డు అసిస్టెంట్ గా కోదాడకి చెందిన ఖాజా మొయినుద్దీన్ పనిచేస్తున్నారు. మండలంలో ఓ ఇంట్లో కిరాయికి తీసుకొని కుటుంబ సభ్యులతో కలిసి ఉంటున్నాడు బుధవారం మొహరం పండగ కావడంతో తన సొంత ఊరైన కోదాడకు కుటుంబ సభ్యులతో వెళ్లారు.ఇంటికి తాళం ఉండటాన్ని గుర్తించిన దొంగలు ఇంట్లో చొరబడి బీరువా తాళం పగలగొట్టి అందులోని ఐదు తులాల బంగారాన్ని దొంగలించారు. సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు స్థానిక ఎస్సై ఈటె సైదులు తెలిపారు.



## బడిఈడు పిల్లలు బడిలోనే ఉండాలి

**యస్ ఐ నరేష్.**



నడిగూడెం ,జులై 18 ,ప్రజా జ్యోతి: బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలని వారిని పనిలో పెట్టుకుంటే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్సై నరేష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో జిల్లా చైల్డ్ వెల్ఫేర్ స్క్వాడ్ బృందం ఆధ్వర్యంలో తనిఖీ నిర్వహించారు. మండల కేంద్రంలో బైక్ మెకానిక్ షాప్ నందు పనిచేస్తున్న బాల కార్మికుని గుర్తించారు. 18 సంవత్సరాలలోపు వయసు గల వారిని పనిలో పెట్టుకోవద్దని షాప్ యజమానికి నోటీసులు ఇచ్చారు. గుర్తించిన బాల కార్మికుడ్ని చైల్డ్ వెల్ఫేర్ ద్వారా పాఠశాలలో చేర్పించే కార్యక్రమం చేపడతారన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా బాలలను పనిలో పెట్టుకోవద్దని దుకాణ యజమానులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ అధికారి తులసీరామ్, సభ్యులు విద్యాసాగర్, వంశి, వెంకట్, పద్మ తదితరులు పాల్గొన్నారు...

## ఎమ్మెల్యే వేముల వీరేశం ఆధ్వర్యంలో అంబరానంటిన" రుణమాఫీ" సంబరాలు



నార్కట్ పల్లి జూలై 18( ప్రజా జ్యోతి) కాంగ్రెస్ అంటేనే రైతు ప్రభుత్వం అంటూ ఇచ్చిన మాటకు కట్టుబడి... ఏకకాలంలో రుణమాఫీ ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయానికి నిదర్శనమని వేముల వీరేశం అన్నారు. రైతు రుణమాఫీ తోలువిడతగా రూపాయల లక్ష రూపాయల మేరకు రైతుల రుణమాఫీ జరుగుతున్న సందర్భంగా మండల కేంద్రంలోని రైతు వేదికలు నిర్వహించిన కార్యక్రమంలో వేముల వీరేశం పాల్గొని మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం వస్తే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి ఈరోజు అమలు చేసిందని, ఎవరు ఎన్ని ఛాలెంజ్ నువ్వు చేసిన, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏకకాలంలో రుణమాఫీ చేస్తూ రైతుల పక్షపాతిగా నిలుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు పాశం శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య, జేరిపోతుల భరత్ గౌడ్, కొమ్మనబోయిన మల్లేష్, మామిడి సుధాకర్ రెడ్డి, దాసరి శివరాజ్, తిరుపుడు మహాలింగం, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.



## గాలి కుమార్‌కు తోటి ఎలక్ట్రీషన్లు సాయం

భూదాన్ పోచంపల్లి, జులై 18 (ప్రజాజ్యోతి): మండలంలోని వంకమామిడి గ్రామానికి చెందిన ఎలక్ట్రిషన్ కార్మికుడైనటువంటి గాలి కుమార్ కు ఇటీవల పెరాలసిస్ రావడంతో తోటి ఎలక్ట్రీషన్లు చెక్కు రూపేనా బాధితునికి 20,000 అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రిషన్ మండల అధ్యక్షులు రాసూరీ సత్యనారాయణ ఉపాధ్యక్షులు దాసరి శ్రీను ప్రధాన కార్యదర్శి ఎర్వ విఘ్నేశ్వరు సహాయ కార్యదర్శి తంతరపల్లి వినోద్ కార్యవర్గ సభ్యులు బాలకృష్ణ, దత్తు, మహేష్, హరీ, రామకృష్ణ, నరసింహ, సురేష్, గౌరవ అధ్యక్షులు పున్న గణేష్, రాము యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## చెరుకు రాములుకు ఘన నివాళులు

నార్కట్ పల్లి జూలై 18( ప్రజా జ్యోతి) నార్కట్ పల్లి పట్టణానికి చెందిన చెరుకు రాములు గురువారం అకాల



మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నార్కట్ పల్లి పట్టణ అధ్యక్షులు జేరిపోతల భరత్ గౌడ్ ఆయన మృతదేహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సట్టుసత్తయ్య, అయితరాజు యాదయ్య, లింగాల రాములు, మిరియాల యాదయ్య, రాములు, గోపాల్ పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్లను చేతి వృత్తి కళాకారులుగా గుర్తించాలి

**జిల్లా ఫోటోగ్రాఫర్ అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షుడు భీమిడి మాధవరెడ్డి**

భూదాన్ పోచంపల్లి, జులై 18 (ప్రజాజ్యోతి): ఫోటోగ్రాఫర్లను చేతి వృత్తి కళాకారులుగా ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలని జిల్లా ఫోటోగ్రాఫర్ అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షుడు భీమిడి మాధవరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు భోగ చంద్రశేఖర్ మండల అధ్యక్షులు దోర్నాల గణేష్, ఉపాధ్యక్షులు సీత శ్రవణ్, కేమ విష్ణుమూర్తి, ప్రధాన కార్యదర్శి మక్తల కృష్ణ, సహాయ కార్యదర్శి మాచర్ల కృష్ణానంద, కోశాధికారి రవ్వ నవీన్, గౌరవ సలహాదారులు దోర్నాల మధుసూదన్, కార్యవర్గ సభ్యులు చెరుపల్లి గణేష్, సిద్దేశ్వర్, ఎరవల స్వామి, గోదాసు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# రైతును రాజును చేయడం కాంగ్రెస్‌కే సాధ్యం

**డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, జిల్లా నాయకులు కిషన్ రావు**

**మండల రైతుల సంబరాలు.. సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం**



తుంగతుర్తి జులై 18 (ప్రజా జ్యోతి) : రైతును రాజును చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యమని, దేశ చరిత్రలో ఒకేసారి రుణమాఫీ చేసిన దాఖలాలు ఇప్పటివరకు లేవని ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డిసిఎంఎస్ డైరెక్టర్, తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, జిల్లా నాయకులు తిరుమల ప్రగడ కిషన్ రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన రుణమాఫీలో భాగంగా గురువారం రూ.1 లక్ష లోపు రుణమాఫీ చేసిన సందర్భంగా తుంగతుర్తి మండల వ్యాప్తంగా రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు తుంగతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామెల్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం టపాకాయలు కాల్చి స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏళ్ల పరిపాలనలో రైతులకు ఇచ్చిన హామీలను ఒక్కటి కూడా నెరవేర్చలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి మొదటి విడతగా ఆగస్టు 15 లోగ లక్ష లోపు రుణమాఫీకి శ్రీకారం చుట్టారని హర్షం వ్యక్తం చేశారు. మొదటి విడతగా లక్ష లోపు రుణమాఫీ చేయడంతో రైతులు సంతోషంగా ఉన్నారన్నారు. రైతులకు అండగా ఉంటూ వ్యవసాయాన్ని పండుగగా చూడాలన్నది కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. రాహుల్ గాంధీ వరంగల్ మహాసభలో రైతు డిక్లరేషన్ లో తెలిపినట్లుగానే రైతు రుణమాఫీ చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మండల రైతులు, కాంగ్రెస్ శ్రేణుల పక్షాన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. రుణమాఫీని జీర్ణించుకోలేని బీఆర్ఎస్ పార్టీ నాయకులు చేసే అసత్యపు ప్రచారాలు మానుకోని మంచి చేసే ప్రభుత్వానికి సహకరించాలని హితవు పలికారు. కెసిఆర్ చెప్పే మాయ మాటలు ఎవరు నమ్మరని, రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానన్న హరీష్ రావు వెంటనే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఉప్పుల రాంబాబు యాదవ్, పార్లమెంటు నియోజకవర్గం యువజన నాయకులు పెద్దబోయిన అజయ్ కుమార్, జిల్లా నాయకులు ఓరుగంటి సత్యనారాయణ, ఎస్సీ సెల్ అధ్యక్షులు తప్పట్ల శంకర్, మాచర్ల అనిల్, అక్కినపల్లి రాములు, ఎనగందుల మల్లేష్ నేత, కటకం సూరయ్య, రమేష్, నరేష్, అబ్దుల్లా, రమేష్ బొంకూరి నాగయ్య రంజిత్, సుమన్, ప్రసాద్, రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**బీఆర్ఎస్ మండల నాయకులు**

మునుగోడు జూలై18(ప్రజాజ్యోతి): బీఆర్ఎస్ పార్టీమాజీ విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు మునుగోడు మండల



కేంద్రం అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శరత్ బాబు, మాజీ సర్పంచ్ గజ్జల బాలరాజు,బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మారగొని అంజయ్య గౌడ్ యడవెల్లి సురేష్,దోటి కరుణాకర్,అయితగోని విజయ్,దుబ్బ రాజశేఖర్ బొల్లం సైదులు,సాదు రాము ఒరంగంటి శంకర్,నందిపాటి వెంకన్న,బోయ లింగస్వామి, బోలుగూరి శ్రీను,సుఖేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## మాదకద్రవ్యాలపై అవగాహన సదస్సు

యాదాద్రి (ఆత్మకూరు)జులై 18(ప్రజాజ్యోతి న్యూస్):(యం)ఆత్మకూరు మండలోని తిమ్మాపూరం గ్రామంలో గురువారం ఎస్ఐ కృష్ణయ్య ఆధ్వర్యంలో మాదకద్రవ్యాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత డ్రగ్స్ వంటి చేడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు.తల్లిదండ్రులు తమ పిల్లల అలవాట్లను ఎప్పటికి అప్పుడు గమనిస్తూ ఉండాలని పేర్కొన్నారు.అదే విదంగా సైబర్ నేరలాగురించి వివరిస్తూ సెల్ ఫోన్లో అపరిచిత వ్యక్తుల నుంచి మెసేజ్లు,ఫోన్ కాల్స్ వంటి పై జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. చైన్ స్నాచింగ్ వంటి విషయాలపై అవగాహన కల్పించారు.ఊరిలో అపరిచిత వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.




## రైతన్నకి ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్



తుర్కపల్లి మండలం, జులై 18(ప్రజా జ్యోతి) : ప్రజాపాలనలో రైతన్నకు ఇచ్చిన మాట కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుందని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అన్నారు. గురువారం తుర్కపల్లి మండల కేంద్రంలో రైతు రుణమాఫీ సందర్భంగా రైతు వేదికలో రైతులతో కలిసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా తుర్కపల్లి చౌరస్తా నుండి రైతు వేదిక వరకు వందలాదిమంది రైతులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆత్మ గౌరవంతో తలెత్తుకొని బతకాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ అమలు చేస్తుందని అన్నారు .2014లో అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ ప్రభుత్వం ధనిక రాష్ట్రంలో రుణమాఫీని ఏడాదికి 25 వేల చొప్పున నాలుగు విడతలుగా లక్ష రూపాయలు మాత్రమే అమలు చేసిందన్నారు .2018 లో మరోసారి అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ ప్రభుత్వం ఐదేళ్ల అధికారంలో ఉన్నప్పటికీ రుణమాఫీ అమలు చేయలేదన్నారు. ధనిక రాష్ట్రాన్ని బీఆర్ఎస్ చేతిలో పెట్టినప్పటికిని రుణమాఫీని అమలు చేయడంలో వైఫల్యం చెందిన గత పాలకులు కాంగ్రెస్ అమలు చేస్తున్న రుణమాఫీ పై అవాక్కులు, చివాకులు పేల్చడం అబాండాలు మోపే ప్రయత్నం చేయడం దుర్మార్గం అన్నారు. ఆగస్టు 15లోగా మిగతా లక్ష రూపాయల రుణమాఫీ డబ్బులను రైతు ఖాతాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం జమ చేస్తుంది అన్నారు .7 లక్షల కోట్ల అప్పులు ఉన్న ఈ రాష్ట్రంలో ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ చేయడం అధిక భారం అయినప్పటికీని ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం కాంగ్రెస్ పార్టీ నిబద్ధతకు నిదర్శనం అన్న విషయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న రైతులకు మాత్రమే రుణమాఫీ అమలు చేస్తారని బిఆర్ఎస్, బిజెపి నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మొద్దని విజ్ఞప్తి చేశారు రాష్ట్ర ప్రభుత్వం గృహ జ్యోతి బ్రతకానికి ఇప్పటివరకు 635 కోట్ల 52 లక్షల విద్యుత్తు సంస్థలకు చెల్లించింది అన్నారు రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం వల్ల 7 నెలల కాలంలో 40 లక్షల మంది లబ్ధిదారులకు చేకూరింది అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య శ్రీ కి 280 కోట్లు చెల్లించినట్లు తెలిపారు. రైతు రుణమాఫీని పండుగ వాతావరణం లో నిర్వహించాలనుకున్నట్లు తెలిపారు. రైతులకు రుణమాఫీ చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మంత్రులకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి ,ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జినుకల శ్యాంసుందర్, మండల స్పెషల్ ఆఫీసర్ గుర్రం సురేష్, ఏడిఏ పద్మావతి ,తహసిల్దార్ దేశ నాయక్, ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి, ఏవో దుర్గేశ్వరి, నాయకులు గుడిపాటి మధుసూదన్ రెడ్డి, ఎలుగల రాజయ్య, కొమ్మిరి శెట్టి నరసింహులు, ధనావత్ శంకర్ నాయక్, చాడ భాస్కర్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## కస్తూరిబా పాఠశాల లో ఆరోగ్య శిభిరం మరియు అవగాహన కార్యక్రమం




తిరుమలగిరి జులై 18 (ప్రజా జ్యోతి) : తిరుమలగిరి మునిసిపాలిటీ పరిదిలోనీ కస్తూరిబా పాఠశాల యందు ఆరోగ్య మేళ కార్యక్రమంలో భాగంగా పిల్లలకు డాక్టర్ మల్లెల వందన ఆధ్వర్యంలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగింది. తదుపరి సీజనల్ గా వచ్చే వ్యాధుల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కీటక జనిత వ్యాధులు గురించి మరియు కలుషితమైన ఆహారం,నీళ్ల ద్వారా వచ్చే వ్యాధుల పైన తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలీజేయడమైనది. ఈ కార్యక్రమంలో %జనూ% మాలోతు బిచ్చునాయక్, సూపర్ వైజర్ స్వరూప కుమారి, డాక్టర్ మచ్చ శిరీష, ప్రిన్సిపాల్ సుస్మిత,నరసింహా రెడ్డి, విజయ్, ధనమ్మ, ఆశ కార్యకర్తలు, ఉపాద్యాయులు విద్యార్థినిలు పాల్గొన్నారు.

## అన్నదాతకు అండగా రుణమాఫీ పండగ

అనంతగిరి జూలై18( ప్రజా జ్యోతి): అన్నదాతకు అండగా రుణమాఫీ పండగగా రైతులు సంబరాలు చేసుకుంటున్నారని మండల పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రూ.లక్ష లోపు రుణాలను మాఫీ చేసే కార్యక్రమంలో భాగంగా గురువారం సీఎం రేవంత్ రెడ్డి రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో ముఖాముఖి కార్యక్రమాన్ని తిలకించి



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలాభిషేకం త్రిపురవారం రైతు వేదికలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యత ఇస్తూనే రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ ఎంపీపీ చుండూరి వెంకటేశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకట్ రెడ్డి, బాబు నాయక్ ,బుర్ర పుల్లా రెడ్డి, కొండపల్లి వాసు, బుర్ర నర్సిరెడ్డి, బ్లాక్ అధ్యక్షుడు గోపాల్ రెడ్డి,స్వరూప రెడ్డి, ఈదుల కృష్ణయ్య,రవినాయక్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాగుల్ మీరా ప్రధానా కార్యదర్శి నాగేంద్రబాబు,దస్తగిరి, కత్రం నాగేందర్ రెడ్డి, కత్రం జ్ఞానందర్ రెడ్డి,త్రిపురారం గ్రామశాఖ రాఘవరెడ్డి, రైతులు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్



## రైతులకు న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యం

**రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం**

హుజూర్ నగర్, జులై 18 (ప్రజా జ్యోతి): రైతులకు న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యం అవుతుందనీ పార్టీ నాయకులు అన్నారు. గురువారం రైతు రుణమాఫీ చేయడం పట్ల హుజూర్ నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ చౌక్ వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సంబరాలు నిర్వహించారు. వరంగల్ రైతు డిక్లరేషన్ లో ప్రకటించిన విధంగా రాహుల్ గాంధీ ఇచ్చిన మాట మేరకు రెండు లక్షల రుణమాఫీ మొదలుపెట్టిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నాయకత్వంలో హుజూర్ నగర్ ప్రాంతంలో రైతులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని రాజీవ్ చౌక్ లో రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి ల చిత్రపటాలకు ఐఎన్టీయూసీ రాష్ట్ర నాయకులు యరగాని నాగన్న గౌడ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జునరావు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణలో పది సంవత్సరాల ప్రభుత్వ పాలనలో ఉన్న లక్ష రూపాయల రుణమాఫీ చేయడానికి ఆపసోపాలు పడి రాష్ట్రాన్ని ఏడు లక్షల కోట్ల అప్పులు చేసి అధోగతి పాలు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఒకే విడతలో రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేసి ఇచ్చిన మాట ఎన్నడూ కాంగ్రెస్ పార్టీ తప్పదని, రైతులకు న్యాయం జరగాలంటే అది కాంగ్రెస్ ప్రభుత్వం వల్లనే అవుతుందని, ప్రతి పేదవాడికి కాంగ్రెస్ ప్రభుత్వంలోనే న్యాయం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, రైతు సోదరులు, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్ళు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## విధి కుక్కల స్వైర విహారం

**భయాందోళనలో తల్లిదండ్రులు**



భూదాన్ పోచంపల్లి, జులై 18 (ప్రజాజ్యోతి): పట్టణ కేంద్రంలో అలాగే మండలంలోని చాలా గ్రామాల్లో చిన్న పిల్లలను బయటకి పంపాలంటే తల్లిదండ్రులు హడలిపోతున్నారు. చిన్నారులపై వరుసగా జరుగుతున్న కుక్కల దాడులే ఇందుకు కారణం. ఈ మధ్యన కుక్కల దాడిలో చిన్న పిల్లలు ప్రాణాలు కోల్పోయిన సంఘటనతో తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుక్కలని నియంత్రించాల్సిన అధికార యంత్రాంగం పట్టించుకోకపోవడంతో ప్రజల్లో భయాందోళన మొదలవుతుంది. వీధి కుక్కల సమస్యలపై ప్రజలు ఎప్పటికప్పుడు అధికార యంత్రానికి విన్నవిస్తున్న పట్టించుకునే పాపాన పోవడం లేదు అని పలువురు ఆరోపిస్తున్నారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి విధి కుక్కలను అరికట్టి చిన్న పిల్లలను రక్షించాలని తలిదండ్రులు కోరుతున్నారు.

**నేరుగా రైతుల ఖాతాలో డబ్బులు జమ కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి**





మోతె జూలై 18( ప్రజా జ్యోతి ): రైతన్నలకి ఇచ్చిన మాటను నిలబెట్టికోవడం ఒక్క కాంగ్రెస్ పార్టీకి మాత్రమే సాధ్యమని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రం లోని రైతు వేదిక లో ఏర్పాటు చేసిన రైతుల తో ముఖ్య మంత్రి వీడియో కాన్ఫిరెన్స్ లోపాల్గొన్న ఆమె మాట్లాడుతూ.....గత ప్రభుత్వం రైతులను మోసగించి పాలన సాగించిందని తెలిపారు కేవలం ఎనిమిది నెలలో రైతులకు రెండు లక్షల రుణ మాఫీ చేయడం జరుగుతుందని మూడు విడతలుగా గా రుణమాఫీ చేస్తున్నట్లు చెప్పారు మొదటి విడతగా లక్ష రూపాయల లోపు జులై నెల చివరి వరకు ఒక లక్ష యాభై వేలు ఆగష్టు 15 నాటికి రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పూర్తిగా రుణమాఫీ చేయడం జరుగుతుందన్నారు రైతులు ఆత్మ గౌరవం తో బతకాలని కోరారు ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, ఆర్డీఓ సూర్యానారాయణ అధికారులు,రైతులు, నాయకులు రైతులు టపాసులు కాల్చి , సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## తెలంగాణ రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక




మిర్యాలగూడ, జులై 18,( ప్రజా జ్యోతి ): తెలంగాణ రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ యూనియన్ ( భారతీయ మజ్దూర్ సంఘం అనుబంధం )నూతన కార్యవర్గాన్ని గురువారం మిర్యాలగూడ పట్టణంలో ఎన్నుకున్నారు. రాష్ట్ర కమిటీ కార్యనిర్వాహ అధ్యక్షుడిగా వై టి పి ఎస్ లో గ్రేడ్ వన్ ఫోర్ మెన్ గా పని చేస్తున్న చావా విజయ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిమన్నే శశికుమార్ తెలిపారు.వైటిపిఎస్ రీజనల్ కమిటీ అధ్యక్షుడిగా వై. శ్రీనివాస రావు, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా ప్రసాద్,కార్యదర్శి గా కె. వి. రంగారావు,కోశాధికారి గా డి. ఉపేందర్ లను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ గొర్రె వేణు,ఆర్. రమణారెడ్డి,జెన్కో అధ్యక్షుడు జి. నర్సింహులు,ఎల్. రవికుమార్,ఎస్పి డిసి ఎల్ నాయకుడు గుంటూరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ 6 గ్యారంటీల అమలుతోనే పార్టీలో చేరికలు

**మాజీ మంత్రి రామిరెడ్డి దామోదర్ రెడ్డి**

సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూలై 18(ప్రజాజ్యోతి):ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను ఆరు నెలల వ్యవధిలోనే అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీదేనని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి,ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి లు అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని వైట్ హౌజ్ లో ఆత్మకూర్ (ఎస్) మండలంలోని మంగలి తండా మాజీ సర్పంచ్,బీ ఆర్ ఎస్ నాయకులు లూనావత్ నాగరాజు తో పాటు 50 మంది కార్యకర్తలు,నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారికి కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇచ్చిన హామీలను సంపూర్ణంగా అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు.కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు,అభివృద్ధిని చూసి వివిధ పార్టీల నుండి భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని చెప్పారు.రానున్న రోజుల్లో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో నూటికి నూరు శాతం అన్ని స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకుంటామని అన్నారు.రాహుల్ గాంధీ సూచనతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రివర్గం ఏకకాలంలో రెండు లక్షల రైతు రుణమాఫీ చేయడంతో అన్నదాతలు ఆనందంగా ఉన్నారని చెప్పారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందని అన్నారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో కృష్ణ, అమృ,కీర్య నాయక్,గణేష్,డి.సైదులు,శ్రీను,కాళు, సైదులు తోపాటు మరో 50 మంది కార్యకర్తలు ఉన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ సీనియర్ నాయకులు సత్తిరెడ్డి,మద్ది సుధాకర్ రెడ్డి,ఎలిమినేటి రమేష్,కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్,తన్నీరు చిన్న నరసయ్య,దవుడ,ఎల్ రామ్మూర్తి,నరేందర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## కార్మికుల హక్కుల సాధన కై నిరంతరం పోరాటం చేద్దాం

**సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహా రెడ్డి**



కొండమల్లేపల్లి,జూలై 18 ,ప్రజా జ్యోతి: కొండమల్లేపల్లి మండలం లోని చెన్నారం లో సీపీఐ గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కుల ను కాలరాస్తూ కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తుందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణ మాఫీ తో పాటు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కూడా అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, మండల కార్యదర్శి గుమ్మకొండ వెంకటేశ్వర్ రెడ్డి, సహాయ కార్యదర్శి శేఖరా చారి, వీరస్వామి, ధర్మయ్య, ఇద్దయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు వలమల్ల ఆంజనేయులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## ఇచ్చిన మాట నిలబెట్టుకోవడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

నార్కట్ పల్లి జూలై 18( ప్రజా జ్యోతి) ఇచ్చిన మాట నిలబెట్టుకోవడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య అన్నారు. రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవస్థానం నందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, వేముల వీరేశం చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ వరంగల్ డిక్లరేషన్ లో ప్రకటించిన రెండు లక్షల మాఫీని తెలంగాణలో నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేయడం పట్ల క్యాబినెట్ మంత్రులకు ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని తప్పకుండా అమలు చేసిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జేరిపోతుల భరత్ గౌడ్, గాయం శ్యాంసుందర్ రెడ్డి, పుల్లెంల శ్రీనివాస్ గౌడ్, వేముల నరసింహ, జానీ, దైద నాగరాజ్, కొంపెల్లి సైదులు, తిరుగుడు నగేష్ యాదవ్, రవి, కొండల్ రెడ్డి, మంద పరశురాం, తదితరులు పాల్గొన్నారు.



# రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**కోదాడ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి.**
**సూర్యాపేట జిల్లాలో 56217 కుటుంబాలకు రూ.282.98 కోట్ల రుణమాఫీ.**
**సమస్యల పరిష్కారానికి కలెక్టరేట్ లో హెల్ప్ డెస్క్**
**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.**





సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూలై 18(ప్రజాజ్యోతి):రైతు సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని కోదాడ నియోజక వర్గ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి అన్నారు.గురువారం మోతె మండలం రైతు వేదిక లో రైతులతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు.రాష్ట్ర చరిత్రలో శుభదినంగా అభివర్ణించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి,శాసన సభ స్పీకర్,శాసన మండలి చైర్మన్,మంత్రులు, ఉన్నతాధికారులతో హైదరాబాద్ లో రుణమాఫీ కార్యక్రమంలో పాల్గొని రుణమాఫీ కార్యక్రమాన్ని ప్రారభించారు.ఈ కార్యక్రమంలో భాగంగా కోదాడ నియోజక వర్గంలో 6 మండలాల్లో 16864 మంది రైతులకు రుణమాఫీ జరుగుతుందని అన్నారు.రుణమాఫీలో ఏమైనా సమస్యలు,ఇబ్బందులు ఉంటే వ్యవసాయ అధికారులను సంప్రదించాలని అన్నారు.ప్రభుత్వం చేపట్టిన తదుపరి వరంగల్ డిక్లరేషన్ లో రైతులకు ఇచ్చిన రుణమాఫీ హామీని ఆగస్టు 15 నాటికి తప్పక అమలు చేస్తుందని తెలిపారు.ప్రభుత్వం తేదీ 12.12.2018 నుండి 9.12.2023 వరకు రైతుల రెండు లక్షల రుణమాఫీ నిధులు బ్యాంకులకు చెల్లించనున్నట్లు తెలిపారు.తదుపరి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ జిల్లాలో 56217 కుటుంబాలకు మొదట విడతలో రూ.282.98 కోట్లు రుణమాఫీ చేపట్టినట్లు తెలిపారు.ప్రభుత్వం రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు.జిల్లాలోని మొదట విడత రుణ మాఫీ లో సూర్యాపేట నియోజక వర్గం లో 11623 మంది కుటుంబాలు,తుంగతుర్తి 11209 కుటుంబాలు, కోదాడ 16864 కుటుంబాలు,హుజూర్ నగర్ లో 16521 కుటుంబాలు మొత్తం 56217 కుటుంబాలు ఋణమాఫి జరిగినట్లు తెలిపారు.సూర్యాపేట జిల్లాలో 23 రైతు వేదికలలో పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారని తెలిపారు.రైతులు రుణమాఫీ లో ఏమైనా ఇబ్బందులు,సమస్యలు ఉంటే ఆయా మండలాల వ్యవసాయ అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని అలాగే జిల్లా స్థాయిలోని కలెక్టరేట్ లో హెల్ప్ డెస్క్ 6281492368 ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. తేదీ. 12.12.2018 నుండి 9.12.2023 వరకు జిల్లాలో రైతులు తీసుకున్న పంట రుణాలను మూడు విడతల్లో రూ.రెండు లక్షల రుణమాఫీ ఆగస్టు 15 నాటికి చెల్లింపులు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏ.డి.ఏ శ్రీధర్ రెడ్డి,ఆర్.డి.ఓ సూర్యనారాయణ,ప్రత్యేక అధికారి జి.ఎం. పరిశ్రమలు సీతారాం నాయక్,తహసీల్దార్ సంఘ మిత్ర,ఏ.ఓ అరుణ కుమారి,ఎం పి ఓహరి నాయక్,రైతు సమన్వయ కమిటీ చైర్మన్ గురవరెడ్డి, మండల రైతులు తదితరులు పాల్గొన్నారు.



## మండల కేంద్రంలో రైతు రుణమాఫీ సంబరాలు

మఠంపల్లి జూలై 18 ప్రజా జ్యోతి: రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం రైతులందరికీ రెండు లక్షల రూపాయల మేరకు రుణమాఫీని చేస్తూ నిర్ణయం తీసుకొని అమలు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గురువారం నాడు మఠంపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ తో పాటు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులు సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆదురు కిషోర్ రెడ్డి, డిసిసి జిల్లా ఉపాధ్యక్షుడు బచ్చలకూరి బాబు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు సంక్షేమ దిశగా పాలన సాగిస్తూ నేటి నుండి రైతులకు రుణమాఫీ పథకాన్ని వర్తింపజేశారని వారన్నారు గతంలో ఎన్నికలు ఇచ్చిన హామీ మేరకు నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు రుణమాఫీ చేసి నేటి నుండే రైతుల ఖాతాలో జమ చేస్తున్నారని అన్నారు ఈ ఘనత ముఖ్యమంత్రి కే దక్కిందని వారన్నారు.రైతులు తమ వ్యవసాయ పెట్టుబడి కోసం పంట రుణాల మాఫీని వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు చిలుక గురవయ్య,మాజీ సర్పంచ్లు కృపానందం,సుజాత సక్రు నాయక్, మహేష్ గౌడ్, నాగు నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి, విప్ బీర్ల ఐలయ్య ఫోటోలకు పాలాభిషేకం



రాజాపేట జూలై 18 (ప్రజా జ్యోతి): రాజపేట మండల కేంద్రంలో మహాత్మా గాంధీ విగ్రహం వద్ద గురువారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వ ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య చిత్రపటానికి రైతులు కాంగ్రెస్ శ్రేణులు పాలాభిషేకం చేశారు. ఒకే కాలంలో(ఒకేసారి) రైతులకు రుణమాఫీ చేసినందున పాలాభిషేకం చేసినట్లు కాంగ్రెస్ పార్టీ రాజపేట మండల అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా రైతులు ఆనందం వ్యక్తం చేశారు. రాజపేట మండల పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, రాజపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఐరేని నవీన్ కుమార్, రాంజీ నాయక్, విఠల్ నాయక్, రఘునాథపురం అధ్యక్షులు రమేష్, నమిల కేదారి గౌడ్, గౌర బక్కయ్య, కాల్వపల్లి కళ్లెం పాండు, గొలనుకొండ బిక్షపతి సిరిపంగ లక్ష్మణ్, ఆర్కాల గాల్ రెడ్డి, గొల్లపల్లి రాంరెడ్డి, రేగు సిద్ధులు, రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల గ్రామ నాయకులు అనుబంధ విభాగాల అధ్యక్షులు రైతులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం రైతు వేదిక లో జరిగిన కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు ముఖ్యమంత్రి సందేశాన్ని వీడియో కాన్ఫరెన్స్ లో విన్నారు. రైతులు ఆనందం వ్యక్తం చేశారు.



## సీజనల్ వ్యాధుల పట్ల కస్తూర్బా గాంధీ విద్యాలయంలో అవగాహన

మోతె జూలై 18( ప్రజా జ్యోతి ): మండల కేంద్రం లోనీ కస్తూరిబా పాఠశాలల లో ఆరోగ్య మేళ కార్యక్రమంలో భాగంగా పిల్లలకు డాక్టర్ నాగరాజు ఆధ్వర్యంలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగింది. అనంతరము సీజనల్ గా వచ్చే వ్యాధుల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కీటక జనిత వ్యాధులు గురించి కలుషితమైన ఆహారం,నీళ్ల ద్వారా వచ్చే వ్యాధుల పైన తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియజేశారు. కాళ్లు చేతులు సబ్బుతో శుభ్రం చేసుకోవాలని పరిశుభ్రంగా ఉండాలని విద్యార్థులు ఆరోగ్యం క్షీనిస్తే అర్హత గల డాక్టర్ కు చూపించుకోవాలని తెలీజేయడమైనది.ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్స్ శ్రీనివాస్, కమలమ్మ ప్రధాన ఉపాధ్యాయురాలు ధనలక్ష్మి , పద్మ, కుమారి ఆశ కార్యకర్తలు, ఉపాద్యాయులు విద్యార్థినిలు పాల్గొన్నారు.



## ఎంపీడీవోకు ఘన సన్మానం

మోతె జూలై 18( ప్రజా జ్యోతి ): గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో హరి సింగ్ ను మోతే ప్రెస్ క్లబ్ ఆద్వర్యంలో ఎంపీఓగా ఇంచార్జ్ ఎంపీడీవో గా ఉన్నత సేవలను అభినందిస్తూ శాలువాతో పుష్పగుచ్చం అందించి సన్మానించారు. మండల వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాల్లో గ్రామ కార్యదర్శులను గ్రామపంచాయతీ వర్కర్లను నడిపించే విధానం లో సమస్యలను అతి త్వరగా పరిష్కరించే దిశగా సేవలను అందించినందుకు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేస్తూ హరి సింగ్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పల్లెల లక్ష్మణ్, సలహాదారులు పిఎస్ రాము ప్రధాన కార్యదర్శి ఏర్పుల సాయికృష్ణ, సహాయ కార్యదర్శి గట్టి గుండ్ల. రాము, ఉపాధ్యక్షులు కోటి, కోశాధి కారి గురిజాల వెంకన్న ప్రచారకార్యదర్శి ఎలీషా తదితరులు పాల్గొన్నారు.

## గుట్కా కేసులో ఇరువురు నిందితుల అరెస్ట్, రిమాండ్



మిర్యాలగూడ, జులై 18,( ప్రజాజ్యోతి ): మిర్యాలగూడ పట్టణం లో ఈనెల 16వ తారీకున భారీగా పట్టుబడ్డ గుట్కా కేసులు నిందితులు గోపారపు రాజు, ఆకుతోట నరసింహ లను గురువారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు డిఎస్పి కె.రాజశేఖర్ రాజు తెలిపారు.సబ్ డివిజన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాలతో ఈనెల 16వ తారీకున ఒకటో పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన దాడుల్లో సుమారు 11 లక్షల రూపాయల నిషేధిత పోగాకు ఉత్పత్తులు పట్టుకున్నారని తెలిపారు. ఇదే నిదితుల వద్ద కొద్ది రోజుల క్రితమే 15 లక్షలు విలువైన గుట్కా ఉత్పత్తులను పట్టుకున్నామని తెలిపారు. వీరిపై గతంలోనే రౌడీషీట్ ఉన్నట్లు తెలిపారు. అయినప్పటికీ తన పద్ధతి మార్చుకోవటం లేదని, ఇలాగే అక్రమ దందా కొనసాగిస్తే పీడీ యాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు. సబ్ డివిజన్ పరిధిలో పిడిఎస్, గుట్కా దందాలకు ఎవరు పాల్పడ్డా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐ సుధాకర్, ఎస్ఐలు శ్రీను నాయక్ రవికుమార్ లు వున్నారు.

# రైతుల భవిష్యత్ కోసం 2 లక్షల రుణమాఫీ ఎమ్మెల్యే కుంభం అనిల్ రెడ్డి



యాదాద్రి(వలిగొండ)జులై18(ప్రజాజ్యోతి న్యూస్) : రైతుల బంగారు భవిష్యత్ కోసమే రుణ విముక్తి చేయడానికే ప్రభుత్వం 2 లక్షల రూపాయల రుణమాఫీ చేస్తుందని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద ప్రభుత్వం రైతులకు ఒక లక్షల రూపాయల రుణమాఫీ చేసిన సందర్భంగా సీఎం చిత్ర పటానికి పాలాభి షేకం నిర్వహించి రైతులు నిర్వహించిన ర్యాలీ, రుణమాఫీ సంబురాల్లో పాల్గొని రాజీవ్ గాంధీ చౌరస్తా నుండి ఎద్దుల బండి పై రైతులతో కలిసి భారీ ర్యాలీగా రైతు వేదిక వద్దకు చేరుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ను ఆయన జిల్లా కలెక్టర్ హనుమంత్ కె జండగే తో కలిసి వీక్షించి అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల శ్రేయస్సు కోసమే ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, దేశ చరిత్రలో రుణమాఫీ ఒక చారిత్రాత్మక నిర్ణయ%శీ% అని, ఆగష్టు 15 వ తేది వరకు ఎన్నికలల్లో రైతులకు ఇచ్చిన 2 లక్షల రుణమాఫీ చేసి అప్పుల ఊబి నుండి రైతులను విముక్తి చేయబోతున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలల్లో ఇచ్చిన ప్రతి హామీలను తూచ తప్పకుండా అమలు చేసి తీరుతామని, మండలంలోని రైతులకు సాగు నీరందించే బునాదిగాని కాల్వ, ధర్మారెడ్డిపల్లి కాల్వల అభివృద్ధికి నిధులను మంజూరి చేయించి సాగునీరందించేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తానని తెలిపారు. రైతులు రుణ మాఫీ సద్వినియోగం చేసుకోవాలి జిల్లా కలెక్టర్ హనుమంత్ కే జండగే మాట్లాడుతూ రైతులు రుణమాఫీ ని సద్వినియోగం చేసుకోవాలని, రైతులకు ఏ సందేహం ఉన్నా వ్యవసాయ అధికారులు నివృత్తి చేస్తారని, మండలంలోని 3315 మంది రైతులకు లక్ష రూపాయల వరకు రుణ మాఫీ వర్తిస్తుందని, ఇందుకోసం టోల్ ఫ్రీ నంబర్ 08685 293312 ఏర్పాటు చేశామని రైతులు దానిని వినియోగించు కోవాలను సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారిని అనురాధ, మండల ప్రత్యేక అధికారి జగన్నాధ రావు, డివిజనల్ వ్యవసాయ అధికారి దేవి సింగ్, ఎంపిడిఓ జలంధర్ రెడ్డి, తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రె సీనియర్ నాయకులు తంగళ్లపెల్లి రవి కుమార్, మాజీ ఎంపిపి నూతి రామేష్, మాజీ జెఫ్పిటిసి వాకిటి పద్మా అనంతరెడ్డి, పాశం సత్తి రెడ్డి, బడుగు సత్యనారాయణ, కుంభం విద్యా సాగర్ రెడ్డి, వెంకటపాపి రెడ్డి,తుమ్మల యూగంధర్ రెడ్డి, గరిసె రవి, బాతరాజు బాల్ నర్సింహా, పలుసం సతీష్, బెలిండా నాగేశ్వర్, కంకల కిష్టయ్య, కుందారపు కొమురయ్య, పల్లెర్ల రాజు, సుధాకర్, వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీతో రైతుల కళ్లలో ఆనందం. ఎంపీ

### రైతు రుణమాఫీ దేశానికి ఆదర్శం. ఎమ్మెల్యే



నాగారం జూలై 18 ప్రజా జ్యోతి: రైతు రుణమాఫీతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల కళ్ళల్లో ఆనందాన్ని నింపారని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని వర్ధమానుకోట రైతు వేదికలో రుణమాఫీ నిధుల విడుదల ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు. ఎమ్మెల్యే మందుల సామేలు మాట్లాడుతూ రైతు రుణమాఫీతో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలు పరిపాలనలో ఉండి రైతుల సంక్షేమాన్ని విస్మరించిందని రుణమాఫీ అంశాన్ని నిరుకారుస్తూ ఆలయాపన చేసింది అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని ఆయన అన్నారు. గెలిచిన ఆరు నెలల్లోనే 6 గ్యారంటీలను అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లత ఏడిఏ జగ్గు నాయక్ ఎమ్మార్వో బ్రహ్మయ్య ఎంపీడీవో శ్రీనివాస్ పిఎసిఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లింగయ్య యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎల్మ కంటి సోమయ్య బండ గొర్ల జనార్ధన్ వెంకట బిక్షం వీరయ్య వీరమల్లు వెంకన్న కరుణాకర్ నరసింహారెడ్డి బాలకృష్ణ బుక్క శ్రీను పంచాయతీ కార్యదర్శి అంబేద్కర్ రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీ చారితాత్మకం



గరిడేపల్లి జూలై 18(ప్రజా జ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ చేయడంతో రైతు వేదికల వద్ద రైతుల సంబరాలు అంబరాలంటాయి. సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కేంద్రంలోని రైతు వేదికలో రాష్ట్ర ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రుణమాఫీ చేయడంతో రైతులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంతో సంతోషంగా ఉందని రైతు వేదిక వద్ద సంబరాలు జరుపుకున్నారు. మండలంలో లక్ష వరకు రుణమాఫీ 4160 మంది రైతులకు వచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ప్రీతం కుమార్,ఎమ్మార్వో బండ కవిత మండల స్పెషల్ ఆఫీసర్ శ్యాంసుందర్,కరెంట్ ఏఈ నగేష్,పిఎసిఎస్ చైర్మన్ వీరం రెడ్డి శంబిరెడ్డి,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు త్రిపుర అంజన్ రెడ్డి,మండల పార్టీ ఉపాధ్యక్షులు పరమేష్,ఏఈఓ లు గోపి,సంధ్య, నసిమా,త్రివేణి,రైతులు,మహిళా రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం హర్షణీయం...

### డాక్టర్ వేమన్ రెడ్డి



కొండమల్లేపల్లి జూలై 18 ప్రజా జ్యోతి: గ్రామీణ ప్రాంత వైద్యులకు ట్రైనింగ్ తో పాటు సర్టిఫికెట్ అందించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు కొండమల్లేపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మరియు ప్రముఖ డాక్టర్ ఉట్కూరి వేమన్ రెడ్డి తెలిపారు. 16 సంవత్సరాలుగా తమకు గుర్తింపు లేకపోయిందని తమను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు వారు ఒక ప్రకటనలో తెలిపారు.

## మృతురాలి కుటుంబానికి సాయం చేసిన మాజి యం.పి.టి.సి. రేణుక

రాజాపేట, జూలై 18 (ప్రజా జ్యోతి) రాజాపేట మండలం రఘునాథపురం గ్రామంలో ఇటీవల గంధమల్ల నర్సమ్మ అనారోగ్యంతో మరణించగా ఆ కుటుంబానికి గురువారం రఘునాథపురం తాజా మాజీ యం.పీ.టీ.సీ బుడిగే రేణుక 5000/- రూపాయలు ఆర్థిక సాయం అందజేసి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు బుడిగే పెంటయ్య గౌడ్, చల్లురు పోషయ్య, కలకుంట్ల సంపత్, చల్లూరు బానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాజా మాజీ ఎంపీటీసీ బుడిగే రేణుక కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు చెప్పారు.



## రాజపేటలో అమ్మ మాట - అంగన్వాడి బాట ర్యాలీ అక్షరాభ్యాసం



రాజపేట, జూలై 18 (ప్రజాజ్యోతి): రాజపేట మండలంలోని పలు గ్రామాలలోని అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం సందర్భంగా గురువారం ర్యాలీలు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించారు. నమిల లో జరిగిన కార్యక్రమంలో ర్యాలీ సామెత అక్షరాభ్యాస కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ రమణ పాల్గొని మాట్లాడారు. కుర్రారం అంగన్వాడి కేంద్రంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో ర్యాలీ అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ హెడ్ మాస్టర్ కోటిరెడ్డి, ప్రైమరీ హెడ్మాస్టర్ సౌజన్య, అంగన్వాడీ టీచర్ స్వప్న, ఆయా మౌనిక పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రాజాపేట మండలం రేణికుంట గ్రామ అంగన్వాడి కేంద్రం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ హెడ్ మాస్టర్ గడ్డం శ్రీనివాస్ రెడ్డి , అంగన్వాడీ టీచర్ విజయపురం జ్యోతి, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అమ్మ మాట-అంగన్వాడి బాట వారోత్సవాల్లో భాగంగా రాజాపేట సెక్టార్ లోని నిమిల గ్రామంలో అంగన్వాడీ ర్యాలీని నిర్వహించడం జరిగింది. ర్యాలీ అనంతరం తల్లుల సమావేశం లో ఐసిడిఎస్ సూపర్వైజర్ రమణ మాట్లాడుతూ రెండున్నర సంవత్సరాలు పూర్తయిన పిల్లలందరినీ అంగన్వాడీ సెంటర్ కు పంపించాలని తల్లులకు అవగాహన కల్పించారు .ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు, తల్లులు, కిషోర్ బాలికలు, పిల్లలు పాల్గొన్నారు. అమ్మ మాట-అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా ఈరోజు రేణిగుంట, బేగంపేట, నర్సాపూర్, బసంతాపురం, కాల్వపల్లి, పాము కుంట, కాషా గూడెం, మల్ల గూడెం, బేగంపేట, చల్లూరు, రాజాపేట మండల కేంద్రంలో అంగన్వాడి ర్యాలీలు నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన.

### సీఐ



నాగారం జూలై 18 ప్రజా జ్యోతి: మత్తు పదార్థాలైన గంజాయి కోకాయిన్ హెరాయిన్ లాంటి మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలపై సిఐ రఘువీర్ రెడ్డి గురువారం మండల పరిధిలోని మోడల్ స్కూల్ లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని గంజాయి లాంటి మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు. కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కుంట రమేష్ ఏఎస్ఐ వెంకట రాములు హెడ్ కానిస్టేబుల్ వలికి వెంకన్న ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.